# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 198 శనివారం 28- 03 - 2026 పేజీలు : 8 వెల. 2/-

Printed by Guntur, Prakasam, Krishna , Circulated From Guntur, Prakasam, Krishna , Kakinada, Anantapur, NTR, Ongole, Visakapatnam, Eluru, Telangana








**ముఖ్య ప్రకటనలు**

మీ ఇంట వివాహాది శుభకార్యములు
మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు
మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో
అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.

ఇతర వివరముల కొరకు
క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం
సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్

Ph.No: 98497 07349





## ప్రధానికి ధన్యవాదాలు తెలిపిన లోకేశ్..

**అమరావతి, మార్చి 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** భారత దేశంలో పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాలను కేంద్ర ప్రభుత్వం భారీగా తగ్గించడంపై ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ప్రధాని మోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సామాన్యులపై భారం పడుకుండా ఎన్డీయే సర్కార్ నిర్ణయం తీసుకుందని ప్రశంసలు కురిపించారు. 'పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాలను భారీగా తగ్గించిన ప్రధాని మోదీకి ధన్యవాదాలు. సామాన్య, మధ్యతరగతి ప్రజలపై భారం పడకుండా ప్రధాని మోదీ తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయం. పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాలను లీటర్‌కు రూ.10 తగ్గించారు. డీజిల్‌పై పూర్తిగా రద్దు చేశారు. ప్రజలకు ఉపశమనం కలిగించేలా తీసుకున్న ఈ నిర్ణయంతో ప్రజా సంక్షేమ ప్రభుత్వమని ఎన్డీయే మరోసారి నిరూపించుకుంది. దేశంలో ఇంధన కొరత రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావం నుంచి ప్రజలకు ఊరటనిస్తూ ఇంధన ధరలు పెరగకుండా భారీగా ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించారు. అందుకు ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు' అంటూ లోకేశ్ ప్రశంసించారు.

కాగా, శుక్రవారం నాడు పెట్రోల్, డీజిల్ రెండింటిపై లీటరుకు రూ.10 చొప్పున ఎక్సైజ్ సుంకాన్ని కేంద్ర ప్రభుత్వం తగ్గించింది. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. నూతన పన్నుల ప్రకారం పెట్రోల్‌పై లీటరుకు రూ.3లు తగ్గగా, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం సున్నాగా మారింది.



# అమరావతియే శాశ్వత రాజధాని

### భవిష్యత్‌లో రాజధానిని మార్చకుండా అసెంబ్లీలో తీర్మానానికి క్యాబినెట్ ఓకే
### మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడి

**అమరావతి, మార్చి 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తరచూ మార్పు చేయకుండా అమరావతిని శాశ్వత రాజధానిగా ఉంచేందుకు శాసనసభలో తీర్మానం చేయాలని క్యాబినెట్ నిర్ణయించింది. రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధిని కూడా దృష్టిలో ఉంచుకుని సీఎం చంద్రబాబు నాయకత్వంలో సమావేశమైన మంత్రివర్గం ఈ నిర్ణయం తీసుకుంది. దీనికోసం ఏపీ పునర్విభజన చట్టం- 2014లోని సెక్షన్ 5ను సవరించాలని కేంద్రాన్ని కోరుతూ అసెంబ్లీలో ప్రత్యేక తీర్మానం చేయాలని నిర్ణయించింది. సెక్షన్ 5లోని సబ్ సెక్షన్ (2)లో 'అమరావతి వద్ద' అనే పదాన్ని చేర్చాలని, సెక్షన్ 5కు వివరణలో 'మరియు అమరావతి అనగా, ఏపీ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీ సీఆర్‌డీఏ) చట్టం-2014 కింద నోటిఫై చేయబడిన రాజధాని నగర ప్రాంతాలు కూడా కలిసి ఉంటాయి' అనే పదాలను కలపాలని కూడా నిర్ణయించింది. ఇలా క్యాబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు.

**క్యాబినెట్ ముఖ్య నిర్ణయాలు**

హైకోర్టు ప్రతిపాదన మేరకు రాష్ట్రంలో కొత్తగా 96 కోర్టుల ఏర్పాటుకు ఆమోదం. 1,730 పోస్టులు కొత్తగా సృష్టించడానికి అనుమతి.

క్వారీ లీజుల్లో వడ్డెర సంఘాలకు ప్రీమియం మొత్తం, సీనరేజి ఫీజులో 50శాతం రాయితీ. 15శాతం క్వారీలు వడ్డెరలకే ఇస్తారు.

మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీ 50శాతం మేర మాఫీ.

ఇళ్లకు పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్‌జీ) వాడుకునే వినియోగదారులకుకూడా గ్యాస్‌సబ్సిడీ వర్తింపు.

ప్రైవేట్ కోచింగ్ సంస్థల నియంత్రణ, రిజిస్ట్రేషన్, పర్యవేక్షణ కోసం 'ఏపీ కోచింగ్ ఇనిస్టిట్యూషన్స్ (రెగ్యులేషన్ అండ్ కంట్రోల్) రూల్స్, 2026 ముసాయిదా నోటిఫికేషన్ జారీకి ఆమోదం.

గుంటూరు జిల్లా నీరుకొండలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి 60మీటర్ల ఎత్తు వరకు అకడమిక్ భవనాలు నిర్మించేందుకు ఆమోదం.

కుప్పంలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలికల గురుకుల పాఠశాలలో ఇప్పటికే మంజూరైన పోస్టులకు అదనంగా పీఈటీ, స్టాఫ్ నర్స్ పోస్టులను గెస్ట్ బేసి?సలో, రికార్డు అసిస్టెంట్ పోస్టును ఔట్ సోర్సింగ్‌లో నియామకానికి ఆమోదం.

నెల్లూరుజిల్లా గంగవరంలో 14.32 ఎకరాల ప్రభుత్వ భూమి అటవీశాఖకు బదలాయింపు. నెల్లూరు జిల్లా బ్రహ్మదేవంలో 1.02 ఎకరాల ప్రభుత్వ భూమిని హాస్పటల్ స్థాపనకు మార్కెట్ విలువ రూ.33.15లక్షలకు ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్‌కు కేటాయింపు.

నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలంలో పవన విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణ కంపెనీలకు లీజుకిచ్చిన భూములు మరో 30ఏళ్లపాటు కొనసాగింపు

నంద్యాలలోని నూనేపల్లిలో రెండెకరాల భూమిని టీడీపీ కార్యాలయ భవన నిర్మాణానికి ఎకరాకు, ఏడాదికి రూ.వెయ్యి చొప్పున లీజుకు కేటాయింపు.

కడప,కర్నూలు జిల్లాల్లో సోలార్ పవర్ ప్రాజెక్టులకు ప్రతి ఐదేళ్లకూ 10శాతం లీజు పెంపుతో 33ఏళ్ల లీజుకు ప్రభుత్వ భూముల

2లో



## సీఎంలతో సమావేశమైన మోదీ..

### ఇంధన సంక్షోభం, రాష్ట్రాల సన్నద్ధతపై సమీక్ష

**న్యూఢిల్లీ, మార్చి 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పశ్చిమాసియాలో ఘర్షణలు, హోర్ముజ్ జల సంధి మూసివేత భయాల కారణంగా అంతర్జాతీయ సంక్షోభం తలెత్తడంతో రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఇంధన సంక్షోభంపై చర్చించారు. పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ, ఎరువుల సరఫరాకు ఎదురవుతున్న సమస్యలు, రాష్ట్రాల సన్నద్ధతను సమీక్షించారు. అసెంబ్లీ ఎన్నికలు ప్రకటించిన రాష్ట్రాల ముఖ్యమంత్రులు మినహా తక్కిన రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ వర్చువల్ సమావేశంలో పాల్గొన్నారు. దేశ ఇంధన అవసరాలను తీర్చేందుకు, ఇంధన సరఫరా స్థిరంగా ఉండేందుకు కేంద్రం పలు చర్యలు తీసుకుంటోంది. అయితే క్షేత్రస్థాయిలో అమలు కోసం రాష్ట్రాల సహకారాన్ని ఇప్పటికే కోరింది. పశ్చిమాసియాలో పరిస్థితుల ప్రభావం అంతర్జాతీయంగా అన్ని దేశాలపై పడిందని, భారత్‌పైనా ప్రభావం ఉందని ప్రధాని మోదీ పార్లమెంటు ఉభయసభల్లోనూ ప్రకటించారు. కోవిడ్ మహమ్మారిని సమష్టిగా ఎదుర్కొన్నట్టే తాజా పరిస్థితులను కేంద్రం, రాష్ట్రాలు కలిసికట్టుగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. నిత్యావసర వస్తువుల సరఫరాకు ఎలాంటి అవాంతరం కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని రాష్ట్రాలను కోరారు. టీమిండియా స్పిరిట్‌తో పనిచేసి దేశానికి మారదర్శకంగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రులతో మోదీ తాజాగా వర్చువల్ సమావేశంలో పాల్గొనడం ప్రాధాన్యం సంతరించుకుంది.

**హాజరైన సీఎంలు :** ప్రధానమంత్రి నిర్వహించిన వర్చువల్ మీట్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు,

2లో

## ఇదే సీఎం సంకల్పం: మంత్రి సవిత



**అమరావతి, మార్చి 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** నూతన వడ్డెర సొసైటీల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని మంత్రి సవిత తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని స్పష్టం చేశారు. వడ్డెర్లకు ఇచ్చిన హామీలను మంత్రి నారా లోకేశ్ నిలబెట్టుకున్నారన్నారు. వడ్డెర్ల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని.. వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని సీఎం సంకల్పించారని మంత్రి సవిత వెల్లడించా

2లో



## అండగా ఉంటాం..

## రాయవరం బస్సు ప్రమాద బాధితులను పరామర్శించిన ఏపీ మంత్రులు.

**ప్రకాశం: మార్చి 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మార్కాపురం మండలం రాయవరం ప్రమాద బాధితులను ఆంధ్రప్రదేశ్ మంత్రులు బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పరామర్శించారు. ఒంగోలు ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకుని చికిత్సపొందుతున్న బాధితులకు అందుతున్న వైద్య సదుపాయాల గురించి అధికారులు, వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని.. ఎవ్వరూ అధైర్య పడొద్దని బాధిత కుటుంబాలకు మంత్రులు హామీ ఇచ్చారు. పరామర్శ అనంతరం మంత్రులిద్దరూ

2లో

## త్వరలోనే విజయవాడ, అనంతపురంలో తలసేమియా సెంటర్లు: నారా భువనేశ్వరి

**చిత్తూరు, మార్చి 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కుప్పం నియోజకవర్గంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి పర్యటన కొనసాగుతోంది. ఈరోజు(శుక్రవారం) కుప్పం టీటీడీ కల్యాణ మండపంలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వయం ఉపాధికి చేయూత' కార్యక్రమంలో భువనేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 40 మంది మహిళలకు కుట్టు మిషన్లు, 30 మందికి తోపుడు బండ్లు, పలువురికి వినికిడి మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలను భువనేశ్వరి వివరించారు. ప్రజాసేవే పరమావధిగా ఎన్టీఆర్ పనిచేశారని భువనేశ్వరి తెలిపారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ స్థాపించి 29 సంవత్సరాలు పూర్తయిందన్నారు. చంద్రబాబు రాజకీయాల్లో బిజీగా



ఉండటం వల్ల ట్రస్ట్ బాధ్యతలు తనకు అప్పగించారని అన్నారు. చంద్రబాబు అందించిన స్ఫూర్తితో ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళుతున్నామన్నారు. తలసేమియా వ్యాధిగ్రస్తులకు తమ వంతు సాయం అందిస్తున్నామని చెప్పారు. త్వరలోనే విజయవాడ, అనంతపురంలో కూడా తలసేమియా సెంటర్లు ప్రారంభిస్తామని నారా భువనేశ్వరి ప్రకటించారు.

# అమరావతే శాశ్వత రాజధాని

కేటాయింపు.
పునరుత్పాదక ఇంధన జోన్లకు ఏపీసోలార్ పవర్ కార్పొరేషన్ బదులు నెడ్క్ష?ఏపను నోడల్ఏజెన్సీ నియమిస్తూ జారీచేసిన జీవోకు ఆమోదం.
అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పనులకు ఏపీసీపీడీసీఎల్ వసూలు చేసే చార్జీలు 15శాతం నుంచి 2.5 శాతానికి తగ్గింపు.
సుజ్లాన్ ఎనర్జీ,ఆక్సిస్ ఎనర్జీ చేపట్టిన ప్రాజెక్టుల పూర్తికి గడువు మరో రెండేళ్లపాటు పొడిగింపు.
ఆర్థిక శక్తిగా అమరావతి
సీఎం ఆశయమిదే: మంత్రి కొలుసు
ఆర్థిక శక్తిగా అమరావతి ఉండాలనేది సీఎం చంద్రబాబు ఆశయమని మంత్రి కొలుసు పార్థసార?థి తెలిపారు. నిబంధనల ప్రకారమే రాజధానిపై చట్టసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపనున్నట్లు వెల్లడించారు. శాసనమండలిలో తీర్మానం చేస్తారా అని ప్రశ్నించగా, రూల్ ప్రకారం ఎక్కడ పెట్టాలో అక్కడ పెడతామని మంత్రి తెలిపారు. 20 ఏళ్లు కూటమే ఉంటుందంటున్నారు కదా.. ఇంకెందుకు తీర్మానం అని ప్రశ్నించగా, 20 ఏళ్ల తర్వాతైనా ఎవరైనా వచ్చి మార్చకుండా జాగ్రత్త తీసుకుంటున్నామన్నారు. "ఇప్పటికే సీఆర్‌డీఏ చట్టం ఉంది. అయినా, రాజకీయ కారణాలతో భవిష్యత్తులో రాజధానిని మార్చకుండా రాజ్యాంగం, చట్టం ప్రకారం అదనపు జాగ్రత్త తీసుకుంటున్నట్లు తెలిపారు. అమరావతే రాజధాని అని హైకోర్టు కూడా తేల్చి చెప్పిందని ఆయన గుర్తు చేశారు. రెండో దశ పూలింగ్ కోసం రైతులను నమ్మించడానికే తీర్మానం చేస్తున్నారా అని ప్రశ్నించగా, సీఆర్‌డీఏ చట్ట ప్రకారం రాజధాని ప్రాంతాన్ని విస్తరించవచ్చని, దానికోసం తీర్మానాలతో పని లేదని తెలిపారు. శాసనమండలిలో వైసీపీ బలం ఉన్నందునే, ఈసారి మండలి సమావేశం పెట్టట్లేదని వైసీపీ నేతలు అంటున్నారని ప్రస్తావించగా, ప్రశ్నించేందుకు వచ్చిన అవకాశాన్ని సైతం వైసీపీ వదులుకుంటున్నదని తెలిపారు. రాజధానిపై అప్పులు తెచ్చినందునే అమరావతిపై తీర్మానం చేస్తున్నారనే వైసీపీ నేతల విమర్శలపై స్పందిస్తూ.. చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి వచ్చి అడిగితే సమాధానం చెబుతామన్నారు. అమరావతిలో అగ్ని ప్రమాదాలపై విచారణకు ఆదేశించామని ఒక ప్రశ్నకు జవాబుగా తెలిపారు.

## రాయవరం బస్సు ప్రమాద బాధితులను పరామర్శించిన ఏపీ మంత్రులు.

మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ.. 'మార్కాపురంలో బస్సు ప్రమాద ఘటన దిగ్భ్రాంతికి గురి చేసింది. ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. హోమ్ మినిస్టర్ అనిత, రవాణా శాఖ మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డిని ఘటనా స్థలానికి పంపారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు సైతం వెంటనే స్పందించారు. ప్రస్తుతం గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందుతోంది. బాధితులను ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాయి. ప్రమాదానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఘటనపై రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, గవర్నర్ అందరూ స్పందించారు' అని చెప్పారు. మార్కాపురంలో జరిగిన బస్సు ప్రమాద ఘటన అత్యంత బాధాకరమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. క్షతగాత్రులు కోలుకుని ఇంటికి వెళ్లే దాకా చంద్రబాబు సర్కార్ బాధ్యత తీసుకుంటుందని అన్నారు. ప్రమాదంలో మరణించిన వారికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 5లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ. 2లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాయని ఆయన పేర్కొన్నారు. అలాగే గాయపడిన వారికి ఏపీ ప్రభుత్వం రూ. 2లక్షలు, కేంద్రం రూ. 50వేలు ప్రకటించాయని చెప్పారు. బాధితులంతా కూలి పనులు చేసుకునే పేదవాళ్లని, వారిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ భరోసా ఇచ్చారు. కాగా, ఈ ప్రమాదంలో 14 మంది మృతిచెందగా.. 28 మంది గాయపడిన సంగతి తెలిసిందే.

## చీరాలలో రామ్ చరణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా




**చీరాల, మార్చి 27(క్రైమ్ కౌంటర్):** మెగాస్టార్ చిరంజీవి తనయుడు, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా చీరాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. చీరాల వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న రాధా రంగా మిత్రమండలి కార్యాలయంలో సాయంత్రం ఐదు గంటలకు జరిగిన ఈ కార్యక్రమంలో మిత్రమండలి అధ్యక్షుడు గోకుల్ కిరణ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రామ్ చరణ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రామ్ చరణ్ పేరు మీద పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. మెగాస్టార్ చిరంజీవి వారసుడిగా నటనలో తన ప్రతిభను చాటుకుంటూ, తండ్రికి తగ్గ తనయుడిగా నిలిచారని కొనియాడారు. సేవా కార్యక్రమాల్లో కూడా చిరంజీవి పేరును నిలబెట్టే విధంగా ముందుకు సాగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. రామ్ చరణ్ మరిన్ని పుట్టినరోజులు జరుపుకుంటూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాధా రంగా మిత్రమండలి బాపట్ల జిల్లా అధ్యక్షుడు గోకుల్ కిరణ్, చీరాల పట్టణ జనసేన పార్టీ నాయకులు అనుమకొండ కిషోర్, యువ నాయకులు అశోక్ కుమార్, జనసేన నాయకులు పాపిశెట్టి అంజిబాబు, సురేష్, రిటైర్డ్ ఎస్సై పుల్లయ్య నాయుడు, రావూరి బాలాజీతో పాటు చిరంజీవి, రామ్ చరణ్ అభిమానులు మరియు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## వ్యాపారవేత్తలుగా వడ్డెర్లు... ఇదే సీఎం సంకల్పం: మంత్రి సవిత

రు. కూటమితోనే వడ్డెర్లకు ఆర్థిక, సామాజిక గుర్తింపు అని మంత్రి తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మైనింగ్ లీజుల్లో వడ్డెర సొసైటీలకు 15 శాతం కేటాయింపు చేయనున్నట్లు తెలిపారు. సీనరేజీలో 50 శాతం మినహాయింపు కల్పించనున్నట్లు చెప్పారు. రాష్ట్ర పండుగగా వడ్డె ఓబన్న జయంతిని నిర్వహిస్తున్నట్లు మంత్రి సవిత పేర్కొన్నారు.
మైనింగ్ లీజుల్లో రిజర్వేషన్ల కేటాయింపు, 50 శాతం సీనరేజీ మినహాయింపు చర్యలపై వడ్డెర కులస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితకు వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వరరావు, డైరెక్టర్లు ధన్యవాదాలు తెలిపారు. అలాగే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ చిత్రపటాలకు వడ్డెర్లు పాలాభిషేకం చేశారు.

## సీఎంలతో సమావేశమైన మోదీ.. ఇంధన సంక్షోభం, రాష్ట్రాల సన్నద్ధతపై సమీక్ష

ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణు దేవ్ సాయి, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, జేకే సీఎం ఒమర్ అబ్దుల్లా, పంజాబ్ సీఎం భగవంత్ మాన్, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి, గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు: వదంతులతో పెట్రోల్ ఇక్కట్లు



**క్రైమ్ కౌంటర్ న్యూస్....గుంటూరు జిల్లా....** గుంటూరులో పెట్రోల్ కొరత ఏర్పడిందనే వదంతులతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు పెట్రోల్ బంకులు నిల్వలు లేవని బోర్డులు పెట్టడంతో, వాహనదారులు వెనుదిరిగి వెళ్లాల్సి వస్తోంది. ఉన్న కొద్ది బంకుల వద్ద భారీగా క్యూలైన్లు ఏర్పడుతున్నాయి. రాబోయే రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు....

## క్రైస్తవ స్మశాన వాటికకు రెండో మార్గం - స్థానికుల హర్షం





**చీరాల, మార్చి 27(క్రైమ్ కౌంటర్):** బాపట్ల జిల్లా చీరాలలో గవర్నమెంట్ హాస్పిటల్ ఎదుట ఉన్న క్రైస్తవ స్మశాన వాటికకు రెండో మార్గం ఏర్పాటు చేయడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.
ఇప్పటి వరకు ఈ స్మశాన వాటికకు ఒకే మార్గం ఉండేది. లోపలికి వెళ్లడానికి, బయటికి రావడానికి అదే మార్గాన్ని వినియోగించాల్సి రావడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా హైయ్యర్‌పేట, థామస్‌పేట, వుడ్‌నగర్ ప్రాంతాల ప్రజలకు ఈ స్మశాన వాటిక అత్యంత అవసరమైనది కావడంతో సమస్య మరింత తీవ్రంగా ఉండేది. మరణించిన వారిని అంత్యక్రియల కోసం తీసుకెళ్లే సమయంలో ఒకే మార్గం ఉండటం వల్ల రాకపోకల్లో ఇబ్బందులు ఎదురయ్యేవని స్థానికులు తెలిపారు.
ఇటీవల రెండో వైపు మార్గం ఏర్పాటు చేయడంతో సమస్యకు పరిష్కారం లభించింది. ఇకపై రాకపోకలు సులభతరం అవుతాయని, ఈ నిర్ణయం ఎంతో ఉపయుక్తంగా ఉందని క్రైస్తవ సోదరులు అభిప్రాయపడుతున్నారు.

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు పాల్గొన్న పెదకూరపాడు మండలం నాయకులు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు గ్రామంలోని మిట్ట సెంటర్లోని శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం అలయంలోని సీతారామ సమేత లక్ష్మణ అంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ పెద్దలు ఏటుకూరి బ్రహ్మయ్య, అర్తిమల్ల రమేష్, గల్లా బాబురావు, వడ్లమూడి అప్పారావు, మక్కెనసాగర్, అన్నా ప్రసాద్, పెనుముచ్చు రమేష్, మరియు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని గోత్రనామాలతో అభిషేకాలు నిర్వహించుకున్నారు. అనంతరం స్వామివారి కల్యాణోత్సవాన్ని కనుల పండువగా చేపట్టారు. కల్యాణ వైభోగాన్ని కనులారా వీక్షించి భక్తజనం పులకించింది. నూతన దంపతులు పూజాది క్రతువులో పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయ చతుర్వేదాలతో నూతన దంపతులను ఆశీర్వచనం పలికారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్వర్యంలో తీర్థప్రసాదాలు, అన్నదానం చేపట్టారు.

## ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఆర్డీవో ఎన్.బాలకృష్ణ.



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట –** నరసరావుపేట నూతన రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్.బాలకృష్ణ శుక్రవారం నరసరావుపేట ఎమ్మెల్యే అరవిందబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో ఆర్డీవో ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు ఆర్డీవోకు అభినందనలు తెలియజేస్తూ నియోజకవర్గ అభివృద్ధిలోనూ, ప్రజలకు ప్రభుత్వ సేవలను వేగవంతంగా అందించడంలో రెవెన్యూ యంత్రాంగం పనిచేయాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని సూచించారు. నరసరావుపేట డివిజన్ పరిధిలోని వివిధ పెండింగ్ అంశాలు మరియు పాలనాపరమైన విషయాలపై ఈ సందర్భంగా వారు చర్చించారు. ఎమ్మెల్యే సూచనల మేరకు ప్రజలకు అందుబాటులో ఉంటూ, నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఆర్డీవో బాలకృష్ణ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## రామతీర్థం ముస్తాబు




**మార్చి 27 క్రైమ్ కౌంటర్ న్యూస్):** విజయనగరం జిల్లా రామతీర్థం శుక్రవారం జరిగే శ్రీరామనవమి వేడుకలకు ముస్తాబైంది. వేకువజామున 3 గంటలకు ఆలయంలోని సీతారామ సమేత లక్ష్మణ, హనుమ విగ్రహాలకు పంచామృతాభిషేకాలు నిర్వహించి ఉదయం 6 గంటల నుంచి భక్తులకు దర్శనం కల్పిస్తారు. ఉదయం 8 గంటలకు సీతారామ ఉత్సవ విగ్రహాలను కల్యాణ వేదిక వద్దకు మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్ఛరణల మధ్య తీసుకుని వస్తారు. 10 గంటలకు సీతారాముల కల్యాణ క్రతువు మొదలవుతుంది. 11 గంటలకు సింహాచల వరాహలక్ష్మీనృసింహస్వామి దేవస్థానం నుంచి వచ్చిన పట్టు వస్త్రాలను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అందజేస్తారు.

క్రైమ్ కౌంటర్ గుంటూరు

# యువత బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలి - బాపట్ల జిల్లా ఎస్పీ హెచ్చరిక



**చీరాల, మార్చి 27 (క్రైమ్ కౌంటర్):** యువత బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ సూచించారు. బెట్టింగ్ వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుంచి పత్రిక ప్రకటన విడుదల చేశారు.

మార్చి 28 నుంచి దేశవ్యాప్తంగా ఐపీఎల్ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో, కొందరు స్వార్థపరులు క్రికెట్ బెట్టింగ్‌లకు తెరలేపే అవకాశముందని ఆయన తెలిపారు. సులభంగా డబ్బు సంపాదించవచ్చని ఆశ చూపించి ముఖ్యంగా యువతను ఈ వ్యసనంలోకి దింపుతున్నారని పేర్కొన్నారు. ఒకసారి బెట్టింగ్‌కు అలవాటు పడితే బయటపడటం కష్టమవుతుందని, ఒకసారి లాభం వచ్చినా పలుమార్లు నష్టపోయే పరిస్థితులు వస్తాయని చెప్పారు.

బెట్టింగ్‌లో వచ్చిన నష్టాలను భర్తీ చేసుకోవడానికి యువత దొంగతనాలు, ఇతర నేరాలకు పాల్పడుతూ తమ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుకుంటున్నారని ఎస్పీ ఆవేదన వ్యక్తం చేశారు. బెట్టింగ్ అనేది "పెనుభూతం" లాంటిదని, ఆశ చూపి అధఃపాతాళానికి నెట్టేస్తుందని హెచ్చరించారు. క్రికెట్ మ్యాచ్‌లను వినోదం కోసం మాత్రమే చూడాలని, బెట్టింగ్ వైపు మొగ్గు చూపకూడదని సూచించారు.

విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా ఉన్నతంగా ఎదగాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు కూడా పిల్లల ప్రవర్తనపై నిఘా ఉంచి, బెట్టింగ్ అలవాట్లు కనిపిస్తే వెంటనే వారిని ఆ దారిలో నుంచి దూరం చేయాలని సూచించారు. జిల్లాలో బెట్టింగ్ కార్యకలాపాలపై ఇప్పటికే నిఘా పెట్టామని, ఎవరైనా బెట్టింగ్ నిర్వహించినా లేదా ఇతరులను ప్రోత్సహించినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్న సమాచారం తెలిసినా వెంటనే డయల్ 112 లేదా సమీప పోలీస్ అధికారులకు తెలియజేయాలని కోరారు. సమాచారదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు.

# వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధికి టీడీపీ వారు ప్రచారం.

## కూటమి ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి చురకలు.



**క్రైమ్ కౌంటర్** : నరసరావుపేట –ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి గోరంత అయితే వారు చేసుకుంటున్న ప్రచారం మాత్రం కొండంత ఉందని గురజాల మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం నరసరావుపేటలోని తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం ఎల్లప్పుడూ ఆలోచించే వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని, పేదలకు విద్య, వైద్యం చేరువ కావాలన్న సంకల్పంతో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా 17 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.అందులో భాగంగానే గురజాల నియోజకవర్గ పరిధిలోని పిడుగురాళ్ల వద్ద దాదాపు 200 కోట్ల రూపాయలతో మెడికల్ కాలేజీని వైసీపీ ప్రభుత్వమే నిర్మించిందని తెలిపారు.దురదృష్ట వశాత్తు గత ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వం అధికారం కోల్పోవడం వలన ప్రారంభించాల్సిన మెడికల్ కాలేజీ పనులు ఆగిపోయాయని అయితే ఇప్పుడు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఆ కాలేజీని తామే ఏర్పాటు చేసి పూర్తి చేశామని చెప్పుకోవడం హాస్యాస్పదమని మహేష్ రెడ్డి మండిపడ్డారు.దీనిపై బహిరంగ చర్చకు తాము సిద్ధమని ఆయన సవాల్ విసిరారు.పలుమార్లు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు నాయుడు గానీ, ఆయన అనుచరులు గానీ ఈ పల్నాడు ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం ఎన్నడూ ఆలోచించలేదని ఆయన విమర్శించారు. విద్యా, వైద్యం కోసం ఈ ప్రాంతంలో ఒక్కటంటే ఒక్క డిగ్రీ కళాశాలను గానీ,హాస్పిటల్ ని గానీ వారు ఏర్పాటు చేయలేదని ఆరోపించారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సూన్యం అని ప్రచారం హోరేతిస్తున్నారని ఎద్దేవా చేశారు.మాయ మాటలు చెప్పడం, గాల్లో గ్రాఫిక్స్ మేడలు కట్టడం ఒక్క చంద్రబాబు నాయుడు కే సాధ్యమని ఆయన ఘాటుగా విమర్శించారు.

# అటెండర్‌కు జూనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి


## విద్యార్హత ఉంటే ఆ పోస్టుకు అర్హులేనన్న హైకోర్టు

## ఫలించిన 17ఏళ్ల న్యాయపోరాటం



**అమరావతి, మార్చి 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కారుణ్య నియామకం కింద అటెండర్ ఉద్యోగం పొందిన ఓ వ్యక్తి... తన విద్యార్హతలకు అనుగుణంగా ఉన్నత పోస్టులో నియమించాలంటూ 17 ఏళ్లుగా చేస్తున్న న్యాయపోరాటం ఫలించింది. అతని సర్వీసును క్రమబద్ధీకరించి జూనియర్ అసిస్టెంట్‌గా నియమించాలని హైకోర్టు ఆదేశించింది. కారుణ్య నియామకం కింద జూనియర్ అసిస్టెంట్‌గా నియమితులయ్యేందుకు విద్యార్హత ఉన్నా కడప జిల్లా జడ్జి పిటిషనర్ వినతిని తిరస్కరించడాన్ని తప్పుపట్టింది. సంబంధిత ఉత్తర్వులను రద్దు చేసింది. 2011 మార్చి 22 నుంచి పిటిషనర్ శశికాంత్‌రెడ్డిని జూనియర్ అసిస్టెంట్‌గా పరిగణించి, తదనుగుణంగా పదోన్నతులు, టైమ్‌స్కేల్ వర్తింపచేయాలని ఆదేశించింది. ఈ ప్రక్రియను 8వారాల్లో పూర్తి చేయాలని స్పష్టం చేసింది. ఈమేరకు న్యాయమూర్తులు జస్టిస్ ఆర్.రఘునందనరావు, జస్టిస్ టీసీడీ శేఖర్‌తో కూడిన ధర్మాసనం ఇటీవల తీర్పు ఇచ్చింది. కడప జిల్లాలోని ఓ కోర్టులో ఎగ్జామినర్‌గా పనిచేస్తూ 2004లో తండ్రి మరణించడంతో అదే ఏడాది డిసెంబరు 7న కారుణ్య నియమకం కింద శశికాంత్ రెడ్డి అటెండర్‌గా నియమితులయ్యారు. అయితే తనకు జూనియర్ అసిస్టెంట్ పోస్టుకు కావాల్సిన విద్యార్హతలు ఉన్నాయని, తనను ఆ పోస్టులో నియమించాలని కోరుతూ శశికాంత్‌రెడ్డి ఉన్నతాధికారులకు వినతిపత్రం ఇచ్చారు. ఈ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోకపోవడంతో 2009లో హైకోర్టును ఆశ్రయించారు. న్యాయస్థానం విచారణ జరిపి.. పిటిషనర్ వినతిపై నిర్ణయం తీసుకోవాలని కడప జిల్లా జడ్జిని ఆదేశించింది. ఈ వినతిని తిరస్కరిస్తూ 2011 మార్చి 22న జిల్లా జడ్జి ఉత్తర్వులు ఇచ్చారు. వాటిని సవాల్ చేస్తూ శశికాంత్‌రెడ్డి 2011లో మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. పిటిషనర్ తరఫున న్యాయవాది ఇనుగంటి అవనింజ వాదనలు వినిపించారు. ఈ వాదనలు పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం పిటిషనర్ అభ్యర్థనను కడప జిల్లా జడ్జి తిరస్కరించడాన్ని తప్పుపట్టింది. కారుణ్య నియామకం కింద జూనియర్ అసిస్టెంట్‌గా నియమితులయ్యేందుకు పిటిషనర్‌కు విద్యార్హతలు ఉన్నాయని, పేర్కొంది. 2011 మార్చి 22 నుంచి పిటిషనర్‌ను జూనియర్ అసిస్టెంట్‌గా పరిగణించి, తదనుగుణంగా పదోన్నతులు, టైమ్‌స్కేల్ వర్తింపచేయాలని ఆదేశించింది. పిటిషనర్ అటెండర్‌గా పనిచేసి వేతనం పొందినందున వేతన బకాయిలు చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది.

# ఇంధన సమస్యల పర్యవేక్షణకు కేంద్ర మంత్రులతో కమిటీ



**న్యూఢిల్లీ, మార్చి 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పశ్చిమాసియాలో యుద్ధంతో దేశంలో గ్యాస్, క్రూడ్ ఆయిల్ సరఫరాలో సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో కేంద్ర కీలక నిర్ణయం తీసుకుంది. సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు కేంద్ర మంత్రులతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ ఈ కమిటీకి నేతృత్వం వహిస్తారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పురి ఇందులో సభ్యులుగా ఉంటారు.మరోవైపు సామాన్య, మధ్యతరగతి ప్రజలపై ఎలాంటి భారం పడకుండా పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాలను కేంద్రం తగ్గించింది. పెట్రోల్‌పై సుంకాన్ని లీటరుకు రూ.13 నుంచి రూ.3కు తగ్గించింది. లీటరుకు రూ.10గా ఉన్న డీజిల్ ఎక్సైజ్ సుంకాన్ని పూర్తిగా రద్దు చేసింది. హోర్ముజ్ జలసంధి మూసివేత భయాలు, మధ్యప్రాచ్య దేశాల మధ్య కొనసాగుతున్న యుద్ధంతో అంతర్జాతీయంగా చమురు సరఫరాకు అవాంతరాలు తలెత్తుతున్నాయి. పెరిగిన దిగుమతి వ్యయాన్ని తట్టుకుని చమురు సంస్థల రికవరీకి తాజాగా కేంద్రం తీసుకున్న చర్య ఉపయోగపడుతుంది. మరోవైపు, దేశవ్యాప్తంగా రిటైల్ ఔట్‌లెట్స్ యథాప్రకారం పనిచేస్తున్నాయని, అన్ని పంపుల్లోనూ తగినన్ని పెట్రోల్, డీజిల్ స్టాక్‌లు ఉన్నాయని పెట్రోలియం, నేచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ ఒక అధికారిక ప్రకటనలో పేర్కొంది. వదంతులు నమ్మవద్దని, ప్యానిక్ కొనుగోళ్లకు పాల్పడవద్దని వినియోగదారులను కోరింది.

# అతివేగంతో కారు బోల్తా - ఇద్దరికి స్వల్ప గాయాలు



**చీరాల, మార్చి 27(క్రైమ్ కౌంటర్):** బాపట్ల జిల్లా చీరాల మండలం తోటవారి పాలెం జంక్షన్ సమీపంలోని జాతీయ రహదారి 216పై శుక్రవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది. ఒంగోలు నుంచి అమలాపురం వెళ్తున్న వ్యాగన్‌ఆర్ కారు అతివేగంతో అదుపుతప్పి బోల్తా పడింది.

ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న శీను, సురేష్‌లు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే వారు తమ సొంత వాహనంలోనే సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లినట్లు సమాచారం.

ప్రమాదంలో కారు పూర్తిగా దెబ్బతింది. గాయపడిన వారు రొయ్యల చెరువుల కోసం పిల్ల రొయ్యలను ఒంగోలులో కొనుగోలు చేసి అమలాపురం తరలిస్తున్నట్లు తెలిసింది. తోటవారి పాలెం జంక్షన్ వద్ద ఉన్న పెట్రోల్ బంక్ సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

ప్రాథమిక సమాచారం ప్రకారం అతివేగమే ప్రమాదానికి ప్రధాన కారణంగా భావిస్తున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# వాహనాలు హెల్మెట్ లేకుండా నడపరాదు

## బాపట్ల టౌన్ సీఐ రాంబాబు



**బాపట్ల, మార్చి 27(క్రైమ్ కౌంటర్):** బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు బాపట్ల పట్టణ టౌన్ సీఐ రాంబాబు ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద హెల్మెట్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ రాంబాబు మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని సూచించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం ప్రమాదకరమని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. హెల్మెట్ వినియోగంపై అవగాహన కార్యక్రమాలు ఏప్రిల్ 10వ తేదీ వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు. అనంతరం ఏప్రిల్ 10 తర్వాత బాపట్ల పట్టణంలోని పెట్రోల్ బంకుల్లో "నో హెల్మెట్ –నో ఫ్యూయల్" విధానాన్ని అమలు చేస్తామని వెల్లడించారు. ఈ మేరకు వాహనదారులు ముందుగానే అప్రమత్తంగా ఉండి హెల్మెట్ ధరించే అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సైలు విజయ్ కుమార్, నస్రీన్, పట్టణ పోలీసు సిబ్బంది మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల కల్యాణం చూతము రారండి..

**మార్చి 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** శ్రీరామ నవమి నాడు భద్రాచలంలో జరిగే శ్రీసీతారాముల కల్యాణం ప్రత్యక్షంగానో, పరోక్షంగానో వీక్షించడం ఒక భాగ్యమయితే...ఆ కల్యాణ తలంబ్రాలను అందుకోవడం మరింత అదృష్టంగా భక్తులు భావిస్తారు. చీరాల మునిసిపల్ పరిధిలోని పాపరాజుతోటకు చెందిన పొత్తూరి బాలకేశవులు కుటుంబం నేతృత్వంలో 2013 నుంచి కోటి గోటి తలంబ్రాలు సిద్ధం చేసి భద్రాచలం పంపుతున్నారు. ఈక్రమంలోనే గతేడాది సరిగ్గా విజయదశమి నుంచి ఈ ఏడాది ఉగాది వరకు భక్తి శ్రద్ధలతో 25 క్వింటాళ్లు తయారుచేశారు. 2 టన్నులు గింజలను పసుపు, కుంకుమ, ఆవునెయ్యి, నూనె, గులాము, జాస్మిన్‌తో కలగలిపి అక్షితలుగా మారుస్తారు. గోటి తలంబ్రాలను బుధవారం రాత్రి భద్రాచలం పంపించారు. కాగా.. గోటి తలంబ్రాల కోసం విదేశాల నుంచి కొరియర్ ద్వారా వడ్లు పంపి భక్తిశ్రద్ధలతో తలంబ్రాలకు సహకరిస్తారని బాలకేశవులు తెలిపారు. స్వామికి సేవ చేసే భాగ్యంతో తన జన్మ ధన్యమైందన్నారు.



## సీతారాముల కళ్యాణ మహోత్సవం లో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య



**చీరాల, మార్చి 27 (క్రైమ్ కౌంటర్):** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని చీరాల పట్టణంలోని పలు ప్రాంతాల్లో సీతారాముల కళ్యాణ మహోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.కొత్తపేట శ్రీనివాసపురం కోదండరామాలయం, విష్ణు మొలకల వారి వీధి, పుత్తూరు రాజు వారి పందిరి, ముత్యాలపేట శ్రీ సీతారామ మందిరం, బోయినవారిపాలెం శ్రీ సీతారామ మందిరం తదితర ప్రాంతాల్లో జరిగిన ఈ వేడుకలకు చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో పట్టణ, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

## పవన్‌ను కలిసిన యంగ్ బైకర్ తాప్సీ ఉపాధ్యాయ



**అమరావతి, మార్చి 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఒబెసిటీ ముక్త్ భారత్ – మిషన్ హెల్దీ భారత్ యాత్ర చేస్తున్న యంగ్ బైకర్ తాప్సీ ఉపాధ్యాయ, డిప్యూటీ సీఎం పవ న్ కల్యాణ్‌ను కలిశారు. గురువారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఉత్తరప్రదేశ్‌లోని మేరఠ్‌కు చెందిన 23 ఏళ్ల తాప్సీ 2025 మార్చి 9 బైక్ యాత్ర ప్రారంభించారు. ఇప్పటి వరకూ 17,400 కిలోమీటర్ల ప్రయాణం చేసి, 500 పైగా విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆమె, పవన్‌కు వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం, ఆమెను సత్కరించారు. కాగా, అంతకు ముందు వెలగపూడి సచివాలయంలో ఆమెను మంత్రి సత్యకుమార్ సత్కరించి, అభినందించారు.

## బాధితులను ఆదుకుంటాం: హోంమంత్రి అనిత



**మార్చి 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్రైవేటు ట్రావెల్స్‌లోనే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇలాంటి ఘటనలు జరగటం దురదృష్టకరమని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. బస్సు ప్రమాద ఘటన స్థలాన్ని డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తాతో కలిసి ఆమె పరిశీలించారు. మార్కాపురం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డితో కలిసి అనిత పరామర్శించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. స్లీపర్ బస్సుల్లో ఎక్కువగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో వాటి నిర్మాణ స్వరూపం మార్చే అంశం పరిశీలనలో ఉందని చెప్పారు. ప్రమాదాల నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. బాధిత కుటుంబాలను అన్నివిధాలా ఆదుకుంటామని, గాయపడిన వారిని అవసరమైతే గుంటూరు తరలించి మెరుగైన వైద్యం అందిస్తామని పేర్కొన్నారు. బస్సు యజమానిని కూడా అదుపులోకి తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు.

ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌తో తనిఖీలు ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల తనిఖీలకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను నియమించామని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. గతంలో కర్నూలు, ఇప్పుడు మార్కాపురం ఘటనలు దురదృష్టకరమన్నారు. ఘటనలు జరిగినప్పుడే కాకుండా నిత్యం తనిఖీలు జరుగుతుంటాయని చెప్పారు. కర్నూలు ఘటన తర్వాత 270 బస్సులు సీజ్ చేశామని, వాటికి సంబంధించిన పత్రాలు అన్నీ చూపిన తర్వాతే రిలీజ్ చేశామని వెల్లడించారు. ప్రైవేటు బస్సులపై ప్రత్యేక నిఘా పెడతామని, త్వరలో ట్రావెల్స్ యజమానులతో సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చట్టం తీసుకొస్తామని చెప్పారు.

# అమరావతికి ‘అక్షర’ కళ

**ఒప్పంద దశలో ఉన్నాయి.**

**దేశంలోనే తొలి ఏఐ క్యాంపస్ ఇక్కడికే**

**రైతు యూనివర్సిటీకీ ఇక్కడే నాంది**

**కేజీ నుంచి పీజీ వరకూ టాప్ సంస్థలు**

**క్యాంప్‌సలు ప్రారంభించిన విట్ ఏపీ వర్సిటీ,ఎస్ఆర్ఎం, అమృత యూనివర్సిటీ, ఎన్ఐడీ**



**అమరావతి, మార్చి 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** అంతర్జాతీయ స్థాయి విద్యా కేంద్రంగా రాజధాని అమరావతి రూపు దిద్దుకుంటోంది. ఇప్పటికే జాతీయంగా, అంతర్జాతీయంగా ఖ్యాతి గాంచిన పలు విద్యాసంస్థలు అమరావతిలో కొలువు తీరాయి. మరికొన్ని తమ విద్యాసంస్థలను స్థాపించే పనుల్లో బిజీగా ఉన్నాయి. కేజీ నుంచి పీజీ వరకూ అత్యున్నత స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యాసంస్థలకు కూడలిగా రాజధాని కొత్త రూపం సంతరించుకుంటోంది. అమరావతిలో తొట్టతొలిగా అడుగుపెట్టిన విద్యాసంస్థ విట్ ఏపీ యూనివర్సిటీ. 2017లో ఈ సంస్థ 600 మందితో శాఖమూరులో ప్రారంభమైంది. ఇప్పుడది 19,000 మంది విద్యార్థుల సామర్థ్యానికి చేరింది. వంద ఎకరాల్లో ప్రారంభమెన ఈ సంస్థ ఇప్పుడు 200 ఎకరాలకు విస్తరించబోతోంది. కురగల్లు– నీరుకొండలో ఏర్పాటైన మరో ప్రతిష్ఠాత్మక సంస్థ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ. ఇక్కడ 15,000 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీటితోపాటు మాతా అమృతానందమయి ఆధ్వర్యంలో ‘అమృత యూనివర్సిటీ’ నడుస్తోంది. రాజధాని విద్యావనంలో మరో కలికుతురాయి ఇది. పూర్తిస్థాయి కార్యకలాపాలకు వీలుగా యూనివర్సిటీని అభివృద్ధి చేస్తున్నారు. మరో జాతీయ స్థాయి సంస్థ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజైన్(ఎన్ఐడీ) కూడా నాలుగేళ్లుగా విద్యాసేవలు అందిస్తోంది.


తొలి ఏఐ క్యాంపస్..

ప్రముఖ విద్యాసంస్థ బిర్లా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బిట్స్) అమరావతిలో తన క్యాంప్‌సను నిర్మిస్తోంది. ఇటీవలే క్యాంపస్ నమూనాలను మంత్రి లోకేశ్ పరిశీలించారు. దాదాపు ఏడు వేలమంది సామర్థ్యంతో దీనిని సిద్ధం చేస్తున్నారు. ఈ నిర్మాణం పూర్తయితే దేశంలోనే తొలి ఏఐ క్యాంప్‌సగా బిట్స్ అమరావతి ఉండబోతోంది. కాగా, ఎక్స్ఎల్ఆర్ఐ జేవియార్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఒక క్యాంప్‌సను అమరావతిలో నిర్మించేందుకు ఇటీవల సీఆర్డీఏతో ఒప్పందం చేసుకుంది. 61 ఎకరాల్లో దీనిని ఏర్పాటు చేస్తున్నారు. జంషెడ్‌పూర్, ఢిల్లీ తరువాత దేశంలో ఏర్పాటవుతున్న మూడో క్యాంపస్ ఇదే కావడం విశేషం. ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ ప్రాంతీయ క్యాంపస్ పూర్తి కావస్తోంది. దీంతోపాటు అంతర్జాతీయ న్యాయ విద్యా సంస్థ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఏర్పాటుకు తాజాగా ఒప్పందం జరిగింది. సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్(సీఐటీడీ) అమరావతిలో ఏర్పాటు కాబోతోంది. కాగా నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీ(ఐఎన్ఐ)ని కూడా అమరావతిలో ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర హోమ్ శాఖ కిందటేడాది డిసెంబరులో ప్రకటించింది. అయితే వీటితోపాటు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యోగా అండ్ నేచురోపతి, బసవతారకం కేన్సర్ స్కూల్, కేఐఐఎంఎస్(కిమ్స్) మెడికల్ కళాశాలలకు సంబంధించి ప్రతిపాదనలు ఉన్నాయి.

సకల చదువుల కూడలి..

పాఠశాల విద్యారంగంలోను అమరావతిని మేటిగా తీర్చిదిద్దే ప్రయత్నాలు ఫలితాలనిస్తున్నాయి. ప్రముఖ పాఠశాలలు అమరావతిలో అడుగు పెడుతున్నాయి. ఇటీవలే చిన్మయ విద్యాలయం శంకుస్థాపన జరుపుకొంది. కేంద్రియ విద్యాలయం క్యాంప్‌సను అమరావతిలో ఏర్పాటు చేస్తున్నారు. డీఏవీ గ్రూప్ అమరావతిలో రైతు విద్యాలయాన్ని ఏర్పాటు చేస్తోంది. వీటితోపాటు మౌంట్‌పోర్ట్ ఇంటర్నేషనల్ అకాడమి, బేసిల్స్ ఉడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్, శాంటా మారియా ఇంటర్నేషనల్ స్కూలు, ఇండస్ ఇంటర్నేషనల్ స్కూలు, గ్లోబల్ ఇండియన్ ఇంటర్నేషనల్ స్కూలు, రేయాన్ ఇంటర్నేషనల్ స్కూలు అమరావతిలో కొలువుదీరబోతున్నాయి. వీటిలో మెజారిటీ స్కూళ్లకు సీఆర్డీఏ భూ కేటాయింపులు కూడా పూర్తి చేసింది.

# రాజధానిని మార్చాలన్న ఆలోచనే రాకూడదు



**అందుకే పకడ్బందీగా చట్టబద్ధత**

**రేపు సభలో రాజధానిపై 4 గంటల చర్చ**

**మంత్రివర్గ సహచరులతో సీఎం**

**అమరావతి, మార్చి 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** భవిష్యత్తులో రాజధానిని మార్చాలన్న ఆలోచన ఎవ్వరూ చేయకూడదనే పకడ్బందీగా చట్టబద్ధత కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మంత్రి మండలి సమావేశం అజెండా ముగిసిన అనంతరం రాజధాని బిల్లుపై సహచరులతో సీఎం చర్చించారు. 2014లో గుంటూరు – విజయవాడ మధ్యలో రాజధాని అని పేర్కొన్నామని, ఈసారి రాజధాని సీఆర్డీయే పరిధిలోని అమరావతి అని స్పష్టంగా తీర్మానంలో పేర్కొని కేంద్రానికి పంపుతున్నామని సీఎం వివరించారు.2014లో రాజధానిని గుంటూరు– విజయవాడ మధ్య ఏర్పాటు చేసేందుకు అంగీకరించిన జగన్, అధికారంలోకి రాగానే మూడు రాజధానుల పేరుతో అమరావతిని ధ్వంసం చేయాలని చూశారన్నారు. ఈ సందర్భంగా అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చేసిన ప్రయత్నాలను సీఎం వివరించారు. “అమరావతి చట్టబద్ధతపై 2025 మే 8న క్యాబినెట్ ఆమోదించిన తీర్మానాన్ని మే 12న కేంద్ర హోం మంత్రిత్వశాఖకు పంపాం. ఈ తీర్మానాన్ని అసెంబ్లీలోనూ ఆమోదించి పంపాలని పీఎంవో సూచించింది. ఈమేరకు ఈ నెల 28న అసెంబ్లీలో తీర్మానాన్ని ఆమోదించి కేంద్రానికి పంపనున్నాం. ఏపీ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్ 5ను సవరించి తీర్మానం చేయనున్నాం. సెక్షన్ 5లోని సబ్ సెక్షన్ 2లో కొత్త రాజధాని స్థానంలో అమరావతి పేరును చేర్చి సవరణ చేయనున్నాం. శనివారం అసెంబ్లీలో తీర్మానం చేసి అదే రోజు సాయంత్రం ఢిల్లీకి పంపుతాం. ఏప్రిల్ 1న జరిగే కేంద్ర క్యాబినెట్ సమావేశంలో అమరావతి బిల్లుపై తీర్మానం చేస్తారని పీఎంవో తెలిపింది. ఈ పార్లమెంటు సమావేశాల్లోనే అమరావతి బిల్లు ప్రవేశపెడతారు. శనివారం జరిగే ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో సుమారు 4 గంటలపాటు అమరావతి తీర్మానంపై చర్చ నిర్వహించాలని నిర్ణయించాం”అని తెలిపారు.

పవర్... పాయింట్ ప్రజంటేషన్

కూటమి ప్రభుత్వం తొలి నుంచీ విద్యుత్తు చార్జీలు పెంచబోమని చెబుతూ వచ్చిందని, ఇచ్చిన మాటకు కట్టుబడి అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా ఒక్క పైసా భారాన్ని కూడా ప్రజలపై మోపలేదని సీఎం తెలిపారు. విద్యుత్తు రంగాన్ని గాడిలో పెట్టే విషయంలో మన చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమని వ్యాఖ్యానించారు. పవర్‌పై 15 నిమిషాలపాటు ఆయన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. పంపిణీ నష్టాలను తగ్గించుకోవడంపై దృష్టి పెడితే ప్రజలకు మరింత మేలు చేయగలమన్నారు. పీఎం సూర్యఘర్ పథకం కింద ఏప్రిల్ 5 (బాబూ జగ్జీవన్ రామ్ జయంతి) నుంచి ఏప్రిల్ 14 (అంబేడ్కర్ జయంతి) వరకు ఒక్కో నియోజకవర్గంలో రెండు వేల రూఫ్ టాప్‌లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకోవాలని సీఎం సూచించారు. 33/11 కేవీ సబ్‌స్టేషన్ల వద్ద బ్యాటరీ స్టోరేజీ ఎనర్జీ సిస్టమ్‌లను ఏర్పాటు చేయాలని, తద్వారా విద్యుత్ నష్టాలను తగ్గించుకోవడంతోపాటు పీక్ అవర్స్‌లో గ్రిడ్‌పై భారాన్ని తగ్గించగలుగుతామన్నారు. రెండంకెల్లో ఉన్న విద్యుత్ నష్టాలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సింగిల్ డిజిట్‌కి తీసుకు వచ్చామని సీఎం వివరించారు.

నెల్లూరులో రాజకీయం చేయడం కాదు

మీ శాఖలో ఏం జరుగుతుందో దృష్టి పెట్టండి

మంత్రి నారాయణపై చంద్రబాబు సీరియస్

రాజధాని ప్రాంతంలో పదే పదే జరుగుతున్న అగ్నిప్రమాద ఘటనలను క్యాబినెట్ భేటీలో సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. ఈ సందర్భంగా పురపాలక శాఖ మంత్రి నారాయణపై ఆయన సీరియస్ అయినట్టు తెలిసింది. “నెల్లూరులో కూర్చుని రాజకీయం చేయడం కాదు. సొంత శాఖలో ఏం జరుగుతుందో దృష్టి పెట్టండి. రాజధానిలో ఇప్పటివరకు మూడు సార్లు అగ్నిప్రమాదాలు జరిగితే, వాటి వెనుక ఎవరున్నారనేది ఎందుకు నిగ్గు తేల్చలేకపోతున్నారు? వైసీపీ వాళ్లు నేర రాజకీయాలు చేయడంలో ఆరి తేరారు. వారిని తేలిగ్గా తీసుకుంటే పరిస్థితి ఇలానే ఉంటుంది. తాజాగా జరిగిన ప్రమాదంలో కాలిపోయిన పైపులు 130 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతను కూడా తట్టుకోగలవు. వాటిని ఉద్దేశపూర్వకంగా తగలబెడితే తప్ప ప్రమాదం జరిగే అవకాశం లేదు. వెంటనే బాధ్యత తీసుకుని ఏం జరుగుతుందో తెలుసుకోకుండా మీకేం సంబంధం లేనట్టు కూర్చుంటేఎలా?” అని నారాయణను సీఎం ప్రశ్నించారు. ఇకపై ఇలాంటివి జరగకుండా చూసుకోవాలన్నారు. రూ. కోట్ల సామగ్రి ఉన్న ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారా అని సీఎం ప్రశ్నించారు. ఇప్పుడు పెడుతున్నామని నారాయణ సమాధానం ఇవ్వడంతో...ఇప్పుడు పెట్టడం ఏమిటని సీఎం మరోసారి సీరియస్ అయ్యారు.

# తెలుగురాష్ట్రాల్లో 3 రోజుల పాటు వర్షాలు: ఐఎండీ

**మార్చి 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాబోయే మూడు రోజుల పాటు తెలుగు రాష్ట్రాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈదురుగాలులు కూడా వీస్తాయని, కొన్ని చోట్ల ఉరుములతో కూడిన జల్లులు పడతాయని తెలిపింది. తెలంగాణలో రాబోయే రెండు రోజులు గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణంగా ఉండి, ఆ తర్వాత క్రమంగా పెరిగే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్, యానాంలోనూ రాగల మూడు రోజులు ఇదే వాతావరణం కొనసాగి, ఆ తర్వాత ఉష్ణోగ్రతలు 2–3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. కోస్తా ఆంధ్ర, రాయలసీమలో ఉష్ణోగ్రతల్లో పెద్దగా మార్పులు ఉండవని తెలిపింది.



# క్రైమ్ కౌంటర్ ప్రకాశం

శనివారం 28 మార్చి 2026


# వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు రెడ్డి సంక్షేమ సేవా సంఘం ఉచిత మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభించారు.

**క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా ....**మార్కాపురం జిల్లా కేంద్రంలోని గడియార స్తంభం సెంటర్ నందు రెడ్డి సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు గుంటక సుబ్బారెడ్డి అధ్యక్షతన దాతల సహకారంతో మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రావణి చారిటబుల్ ట్రస్ట్ అధినేత్రి డాక్టర్ చపల్లి కనకదుర్గ హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాలుగా రెడ్డి సంక్షేమ సేవా సంఘం ఎన్నో మంచి పనులు చేస్తుందని అదేవిధంగా నేడు చలివేంద్రాన్ని ప్రారంభించడం అభినందనీయమని అన్నారు డాక్టర్ కనకదుర్గ. పేదల కోసం మరెన్నో మంచి కార్యక్రమాలు చేస్తూ ముందుకెళ్లాలని చెప్పారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి రెడ్డి సంక్షేమ సేవా సంఘం కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డి మాట్లాడుతూ మార్కాపురం పట్టణ ప్రజలకు గ్రామ ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎండాకాలంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం మన సంస్కృతిలో ఒక గొప్ప సేవా కార్యక్రమం. ఈ కాలంలో తీవ్ర ఎండల వల్ల ప్రజలు, ముఖ్యంగా ప్రయాణికులు, కూలీలు, పేదవారు ఎక్కువగా ఇబ్బందులు పడుతుంటారు. అలాంటి సమయంలో చలివేంద్రం ద్వారా చల్లని తాగునీరు, మజ్జిగ, పానకాలు అందించడం వాళ్లకు ఎంతో ఉపశమనం కలిగిస్తుంది. చలివేంద్రం ఏర్పాటు చేయడం అనేది కేవలం దాహం తీర్చడం మాత్రమే కాదు, మన మనసులోని మానవత్వాన్ని, దయాగుణాన్ని బయటపెట్టే ఒక మంచి అవకాశం కూడా. చిన్న సహాయం అయినా, అది ఒకరి ప్రాణాలకు ఉపశమనం ఇవ్వగలదు. అందుకే ప్రతి ఒక్కరూ తమ వంతుగా చలివేంద్రాల ఏర్పాటులో పాల్గొనాలి. మన గ్రామం, మన ప్రాంతం చల్లగా ఉండాలంటే మన హృదయాలు కూడా చల్లగా ఉండాలి. ఈ ఎండాకాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి సేవా భావాన్ని చాటుదాం. ఈ కార్యక్రమంలో తిరుమల రెడ్డి రామిరెడ్డి ,కుందూరు రమణారెడ్డి ,వెన్న వెంకట్ రెడ్డి, గుంటక భాస్కర్ రెడ్డి, బొమ్మ రెడ్డి సత్యనారాయణ రెడ్డి, గోరంట్ల చిన్న వెంకట్ రెడ్డి. గోలమరి కాశి రెడ్డి,కందుల బలరామిరెడ్డి







,జీ.నాగిరెడ్డి ,సాదుల యోగి రెడ్డి, ఎర్ర హర్షవర్ధన్ రెడ్డి ,రామకృష్ణారెడ్డి, నాగేందర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి మరియు రెడ్డి సంఘం సభ్యులు మిత్రులు పాల్గొన్నారు.....

## టిఫిన్ హోటల్స్ భోజనం హోటల్స్ మూతపడుతున్నాయి




**క్రైమ్ కౌంటర్ న్యూస్..... ప్రకాశం జిల్లా....** నూడిల్స్ బండ్లు మాత్రం బంపర్ ఆఫర్లు ఇచ్చి వంట గ్యాస్ బ్లాక్ లో కొనుక్కొని వ్యాపారం చేస్తున్నారు ఒంగోలులో తినాలంటే టిఫిను భోజనం దొరకడం లేదు వీళ్ల మాత్రం 80 రూపాయల నుంచి 90 రూపాయలు వరకు జేబులు నింపుకుంటున్నారు...



**క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా...**ఒంగోలు రిమ్స్ లో చికిత్స పొందుతున్న మార్కాపురం బస్సు ప్రమాద క్షతగాత్రులను మంత్రులు డిఎస్ బీవీ స్వామి , గొట్టిపాటి రవికుమార్ గారు, శాసనసభ్యులు బిన్ విజయ్ కుమార్ , ఇంటూరి నాగేశ్వరావు , ఉడా చైర్మన్ రియాజ్ గార్లతో కలిసి పరామర్శించిన టీడీపీ రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు ఒ ఒంగోలు శాసనసభ్యులు శ్రీ దామచర్ల జనార్ధన్ రావు . ఈ సందర్బంగా జనార్ధన్ , మాట్లాడుతూ బస్సు ప్రమాద ఘటన దురదృష్టకరం, ఘటన జరిగిన వెంటనే అధికార యంత్రాంగం స్పందించి క్షతగాత్రులను ఆసుపత్రికి అందరనీ తరలించడం జరిగినది, కొంత మందిని మెరుగైన వైద్యం కోసం ఒంగోలు జిల్లా ఆసుపత్రి కి 16 మందిని తీసుకురావడం జరిగినది. అందరకి పూర్తిగా తగ్గేవరకు ఉచితంగా వైద్యం అందించడం జరుగుతున్నది అన్ని తెలిపారు. చనిపోయిన వారికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షలు, కేంద్రం రూ.2 లక్షలు ఎక్స్గ్రేషియా అందించడం జరుగుతున్నది అన్ని తెలిపారు. బాధితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉ ంటుంది అన్ని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు మరియు అధికారులు పాల్గొన్నడం జరిగినది.....

## విశాఖలో బయటపడ్డ రూ.217 కోట్ల భారీ జీఎస్టీ స్కామ్




**మార్చి 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** విశాఖపట్నం, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్(ణ++×) అధికారులు నిర్వహించిన మెరుపు దాడుల్లో రూ.217 కోట్ల భారీ జీఎస్టీ మోసం వెలుగులోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో విస్తరించిన 72 నకిలీ సంస్థల నెట్‌వర్క్‌ను అధికారులు ఛేదించారు. ఈ నకిలీ కంపెనీలు ఎటువంటి వస్తువులను సరఫరా చేయకుండానే కేవలం కాగితాలపై రూ.1,472 కోట్ల విలువైన లావాదేవీలు సృష్టించిన వైనం బయటపడింది. సామాన్యుల ఆధార్, పాన్ కార్డులను ఉపయోగించి.. తప్పుడు పత్రాలతో ఫోర్జరీ రిజిస్ట్రేషన్లు చేసి ఈ నకిలీ సంస్థలను నడిపిన కేటుగాళ్లను డీజీజీఐ అధికారులు గుర్తించారు. ఈ కేసులో టెక్నికల్ పనులు చూసే సిద్ధగోని ప్రభాకర్, తప్పుడు పత్రాలు సృష్టించిన నాగరాజు నాయక్‌ను అధికారులు అరెస్ట్ చేశారు. ఈ భారీ జీఎస్టీ కుంభకోణానికి ప్రధాన సూత్రధారి ధంట్ల ఆదిరెడ్డి (అంజి రెడ్డి) పరారీలో ఉన్నాడు. అతని కోసం డీజీజీఐ అధికారులు ముమ్మరంగా గాలిస్తున్నారు. నిందితులపై సీజీఎస్టీ చట్టం 2017 ప్రకారం బెయిల్ రాని నాన్-బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. అత్యాధునిక డేటా అనలిటిక్స్ సాయంతో ఈ భారీ ట్యాక్స్ క్రెడిట్ మోసాన్ని విశాఖపట్నం జోనల్ యూనిట్ అధికారులు కనిపెట్టారు. ఈ కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

## శభాష్ రియల్ స్టార్ సీఐ సుబ్బారావు





**క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా...**అగ్ని జ్వాలల్లో చిక్కుకున్న ప్రయాణికులను ప్రాణాలను పణంగా పెట్టి కాపాడారు.
28 మందిని సురక్షితంగా రక్షించడం ఆయన సేవాభావానికి నిదర్శనం
ఇలాంటి పోలీస్ అధికారులు సమాజానికి గర్వకారణం, మార్కాపురం నీకి గర్వకారణం . సీఐ సుబ్బారావు
ప్రజా సమస్యలను తమ సమస్యగా భావించి ఆ సమస్యను పరిష్కరిస్తారు.
అత్యవసర సమయంలో సిఐ సుబ్బారావు చూపిన చాకచక్యం పలువురు ప్రజలు అభినందించారు. ఆయన ఓర్పుకు, సహనానికి,
ధైర్యానికి సెల్యూట్ ఇలాంటి పోలీసులు ప్రతి ఒక్కరు సేవభావానికి నిదర్శనం కావాలని మార్కాపురం జిల్లా ప్రజలు కోరుతున్నారు.....




**క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా.....**తర్లుపాడు మండలం చెన్నారెడ్డిపల్లి గ్రామంలో చీకటి కాసినారాయణ యూత్ ఆద్వర్యం లో చలివేంద్రం ఏర్పాట్లు చేయడం జరిగింది చలివేంద్రం కి సహకరించిన చీకటి శివకాశి , అక్కలి రామ్, అక్కలి వీరాంజనేయలు, అక్కలి సురేష్, అక్కలి కిషోర్, నరసింహ, శ్రీను,మురారి కాశి, వీళ్లు అందరూ కలిసి చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగినది....

## ఎంపి మాగుంటను కలిసిన రిమ్స్ అధికారులు



**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**మార్కాపురం సమీపంలోని రాయవరం వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఒంగోలు సర్వజన వైద్యశాల సూపర్ండెంట్ డాక్టర్ శ్రీ మాణిక్యరావు తో మాట్లాడారు. తన కార్యాలయంలో రిమ్స్ అధికారులు కలిశారు. ప్రమాదంలో గాయపడిన14 మంది క్షతగాత్రులను రిమ్స్కు తరలించడం జరిగిందని వివరించారు .వీరందరికీ సకాలంలో సరైన వైద్యం అందించామని అందరూ ఆరోగ్యంగా ఉన్నారని వైద్యశాల నుంచి డిశ్చార్జి అయ్యేవిధంగా ఆరోగ్యవంతంగా ఉన్నారని అధికారులు తెలిపారు. రిమ్స్ లో ఉన్న క్షతగాత్రులందరినీ పూర్తిస్థాయిలో కోలుకున్న తర్వాతనే వారి స్వస్థలాలకు పంపించాలనిఆయనచెప్పారు. ఏయే గ్రామాలకు చెందిన క్షతగాత్రులను ఉన్నారని వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రిమ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిబంధనలను పాటించాలి !సిఐ షేక్ అన్వర్ భాషా



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,**సర్కిల్ కార్యాలయంలో పట్టణ పరిధిలోని ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు మేనేజర్లతో సిఐ షేక్ అన్వర్ భాషా కౌన్సిలింగ్ నిర్వహించి ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు భద్రతా ప్రమాణాలు పాటించాలని ప్రతి ఒక్క బస్సులో అగ్నిమాపక యంత్రాలు ఉంచాలని చెప్పారు .వాటిని అగ్ని ప్రమాద సమయంలో ఎలా ఉపయోగించాలో డ్రైవర్ హెల్పర్ లకు ట్రైనింగ్ ఇవ్వాలని తెలిపారు. పేలుడు పదార్థాలు ,పేలుడు సంభవించు వస్తువులను ఎట్టి పరిస్థితుల్లోనూ బస్సులలో అనుమతించకూడదని తెలిపారు. డ్రైవర్లు మద్యం సేవించకుండా జాగ్రత్తలను తీసుకోవాలని రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకుగాను పరిమిత వేగంతో బస్సులను నడిపే విదంగా డ్రైవర్లకు సూచనలు ఇవ్వాలని కోరారు. పై నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై పులి శివ నాగరాజు పాల్గొన్నారు.

## చలి వేంద్రం సుప్రారంభించిన సిఐ అన్వర్ భాషా



**ఉలవపాడు క్రైం కౌంటర్ ప్రతినిధి,**మండలంలోని కృష్ణాపురం గ్రామ సెంటర్ లో స్థానిక నాయకుడు సతీష్ సాయంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సి ఐ అన్వర్ బాష శుక్ల వారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోఎస్ ఐ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ మహోత్సవానికి ప్రజాప్రతినిధులు, ఎస్ పి



**ఒంగోలు క్రైశీకౌంటర్ ప్రతినిధి,** నగరంలోని లో పోలీసు క్వార్టర్సులోని శ్రీ రామాలయంలో జిల్లా పోలీసు యంత్రాంగం నిర్వహించిన శ్రీ సీతారామచంద్రస్వామి వారి వసంత నవరాత్రోత్సవ కళ్యాణ మహోత్సవం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలోజిల్లా ఎస్ పిదంపతులు శ్రీ హర్షవర్ధన్ రాజు , ధర్మపత్ని శృతి ,ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి , ఒంగోలు శాసనసభ్యులు శ్రీ శ్రీ దామచర్ల జనార్ధన్ , ధర్మపత్ని శ నాగ సత్య లతా సంతనూతలపాడు శాసనసభ్యులు బి ఎన్ విజయకుమార్ , హుడా చైర్మన్ షేక్ రియాజ్ , తాత ప్రసాద్ , సరస్వతి విద్యాసంస్థలు చైర్మన్ రమణారెడ్డి , భక్తులు పాల్గొన్నారు.

## వైసీపీ ఇన్చార్జి బుర్రాను కలిసిన వైసీపీ నేతలు



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు** ,నియోజకవర్గం వైస్సార్సీపీ పార్టీ కార్యాలయం లో నియోజకవర్గం లోని నాయకులు ,కార్యకర్తలు మాజీ శాసనసభ్యులు , వైస్సార్సీపీ ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ ను శుక్ల వారం కలిశారు.

## సెక్యూరిటీ గార్డే తగులబెట్టాడు



**మార్చి 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాజధాని అమరావతిలో పైపుల దహనం కేసులో పోలీసుల అనుమానమే నిజమైంది. పైపుల స్టాక్ పాయింట్ సెక్యూరిటీ గార్డే నిందితుడిగా తేలింది. ఈనెల 23న రాత్రి మేఘా ఇంజనీరింగ్ కంపెనీ పైపుల స్టాక్ పాయింట్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. సుమారు రూ.10 కోట్ల విలువైన పైపులను అక్కడ ఉంచగా, అందులో సగం పైపులు దగ్ధమయ్యాయని ఆ కంపెనీ ప్రతినిధులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈనెల 11న ఎల్ అండ్ టీ కంపెనీలోనూ ఇదే తరహా అగ్ని ప్రమాదం సంభవించి సుమారు రూ.9 కోట్ల విలువైన పైపులు దగ్ధమయ్యాయి. రాజధాని ప్రాంతంలో వరుసగా జరుగుతున్న పైపుల దగ్ధం కేసులపై సీఎం చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. వరుస ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, కుట్ర కోణం ఉంటే చేధించాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మూడు రోజులుగా అక్కడే మకాం వేసి దర్యాప్తును పర్యవేక్షించారు. లోతుగా విచారణ చేయించారు. అందరి వేళ్లు సెక్యూరిటీ గార్డు రాము వైపే చూపిస్తుండడంతో పోలీసులు తమదైన శైలిలో విచారించగా రాము అసలు విషయాన్ని వెల్లడించినట్లు తెలిసింది. డ్యూటీ విషయంలో సూపర్‌వైజర్ ఉద్దేశపూర్వకంగా వేధిస్తున్నాడని రాము కొంతకాలంగా తీవ్ర మానసిక ఒత్తిడిలో ఉన్నాడు. తనతో ఓవర్ టైం పనిచేపిస్తున్నాడని కోపం పెంచుకున్నాడు. కనీసం సెలవు ఇవ్వడం లేదని, 12 గంటలు చేయాల్సి ఉంటే రోజంతా పనిచేయిస్తున్నాడని పోలీసుల వద్ద రాము ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. వాస్తవానికి రాము ఈనెల 23న సాయంత్రం 6 గంటలకు విధులు ముగించుకొని వెళ్లి పోవాల్సి ఉంది. అంతేగాక ఆరోజు ఆయనకు నీళ్ల విరేచనాలు అవుతుండటంతో డ్యూటీ టైం అయిపోగానే వెళ్లిపోవాలని భావించాడు. అయితే, సూపర్‌వైజర్ అందుకు భిన్నంగా 'రాత్రికి కూడా నీవే విధుల్లో ఉండాలి' అంటూ హుకుం జారీ చేయడంతో రాము తీవ్ర ఆగ్రహానికి గురయ్యాడు. ఏదైనా పెద్ద ఘటన జరిగితేగానీ ఎక్కువ మంది సెక్యూరిటీ గార్డులను పెట్టుకోరని, ఆ ఘటన వల్లనైనా సూపర్‌వైజర్‌పై కంపెనీ చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని రాము భావించాడు. ఆ మేరకు ఆరోజు రాత్రి సమీపంలోని వాహనాల నుంచి పెట్రోల్ తీసి పైపులకు నిప్పంటించినట్లు పోలీసుల విచారణలో అంగీకరించినట్లు తెలిసింది. రాము చెబుతున్నది నిజమేనా? లేదంటే ఇంకా మరే కారణాలైనా ఉన్నాయా అనే కోణంలోనూ పోలీసులు విచారణ సాగిస్తున్నారు. రాముకు ఎవరైనా సహకరించారా అనే కోణంలోనూ మరింత లోతుగా విచారిస్తున్నారు.

## ఘనమంగా శ్రీరామనవమి వేడుకలు




**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** డివిజన్ పరిధిలోని ఆయా ప్రాంతాలలో ఉన్న శ్రీరామనవమి పండుగ సందర్భంగా రామాలయాలలో శుక్రవారం కళ్యాణ మహోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆలయాలు భక్తులతో రద్దీగా కనిపించాయి. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలును అందజేశారు. ఆలయ కమిటీ నిర్వాహకులు అన్న దాన కార్యక్రమాలను చేపట్టారు. భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

## సింహాచలం కొండ దిగువన గుర్తుతెలియని వ్యక్తుల ఘాతుకం




**మార్చి 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** విశాఖపట్నం, సింహాచలంలో దారుణం చోటు చేసుకుంది. సింహాచలం కొండపై శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద సెక్యూరిటీ సూపర్వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మణరావుపై ముసుగు ధరించిన ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు కర్రలతో దాడి చేశారు. కొండ దిగువన ఉన్న ఆలయ ప్రాంగణంలో ఈ ఘటన జరిగింది. కర్రలతో లక్ష్మణరావు ముఖం, తలపై బలంగా కొట్టడంతో.. అతని దవడ ఎముక విరిగి తీవ్ర రక్తస్రావం అయింది. తీవ్ర గాయాలపాలైన లక్ష్మణరావును స్థానికులు వెంటనే గోపాలపట్నంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. గత పదేళ్లుగా సింహాచలం ఆలయంలో సెక్యూరిటీగార్డుగా విధులు నిర్వహిస్తున్న లక్ష్మణరావుపై రెండేళ్ల క్రితం కూడా ఇదే తరహాలో దాడి జరిగినట్లు తెలుస్తోంది. ?తమ కుటుంబానికి ఆధారం తండ్రి మాత్రమేనని.. దేవస్థానం అధికారులు స్పందించి ఆదుకోవాలని బాధితుడి కుమారుడు వేడుకున్నారు. విషయం తెలిసిన వెంటనే గోపాలపట్నం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. లక్ష్మణరావుపై గంజాయి గ్యాంగ్ దాడి చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. వరుసగా దాడులు జరుగుతున్నా దేవస్థానం అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడంపై ఆలయ సిబ్బందిలో తీవ్ర ఆందోళన నెలకొంది.

## కలెక్టర్ ను రాజబాబును కలిసిన ఎంపీ మాగుంట



**ఒంగోలు క్రైశీకౌంటర్ ప్రతినిధి,** నగరంలోని లోని కలెక్టర్ గారి క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజ బాబు ను ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసారు.

## కొత్త పింఛన్ల అంశంపై కసరత్తు జరుగుతోంది: మంత్రి లోకేశ్



**మార్చి 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కొత్త పింఛన్ల మంజూరుపై మంత్రి లోకేశ్ శుభవార్త అందించారు. నియోజకవర్గాల్లో చాలా మంది పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నారని పలువురు మంత్రులు చెప్పారు. ఆ అంశంపై కసరత్తు జరుగుతోందని మంత్రి లోకేశ్ తెలిపారు. ఉండవల్లి నివాసంలో జరిగిన అల్పాహార విందు సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 62.18 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నారు. దీనికోసం ప్రభుత్వం ప్రతి నెలా దాదాపు రూ.2,700 కోట్లు ఖర్చు చేస్తోంది

## ఒంటిమిట్టలో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం.. నేడు ధ్వజారోహణం..



**మార్చి 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్రపంచ వ్యాప్తంగా ఉన్న రామాలయాల్లో తనదైన ప్రత్యేక చరిత్రను సంతరించుకున్న కడప జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి ఆలయం.. బ్రహ్మోత్సవ శోభను సంతరించుకుంది. ఒంటిమిట్ట కోదండ రామాలయంలో ఈ రోజు (శుక్రవారం) ధ్వజారోహణ కార్యక్రమం జరగనుంది. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఒంటిమిట్ట కోదండ రామస్వామి బ్రహ్మోత్స వాలు వైభవంగా జరుగుతున్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వస్తున్నారు.

ప్రత్యేక చరిత్ర కలిగిన ఏకశిలా నగరం..

శుక్రవారం బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ధ్వజస్తంభంపై గరుడ పటాన్ని ఆవిష్కరించనున్నారు. భక్తులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూసే 'శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం' ఏప్రిల్ 1వ తేదీన కన్నుల పండువగా జరగనుంది. సాధారణంగా అన్ని రామాలయాల్లో శ్రీరామ నవమి రోజే సీతారాముల కల్యాణం నిర్వహిస్తారు. కానీ, ఒంటిమిట్టలో మాత్రం అందుకు భిన్నంగా.. నాలుగు రోజుల తర్వాత చతుర్దశి నాటి వెన్నెల రాత్రిలో స్వామివారి కళ్యాణం జరిపించడం ఇక్కడి ప్రత్యేకత. అంతేకాదు.. ఒంటిమిట్ట రామాలయానికి ఒక విశిష్ఠమైన చరిత్ర ఉంది. దేశంలోనే ఎక్కడా లేని రీతిలో ఇక్కడి రామాలయంలో హనుమంతుడు కనిపించడు. ఆంజనేయ స్వామి లేని రామాలయం కూడా ఇదొక్కటే కావడం విశేషం.

భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు..

బ్రహ్మోత్సవాల నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ), జిల్లా యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేసింది. చుట్టుపక్కల ప్రాంతాల నుంచే కాకుండా తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం ఉండటంతో రవాణా, భద్రతా పరంగా పకడ్బందీ చర్యలు తీసుకున్నారు.

## హంద్రీ-నీవా పనుల్లో నిర్లక్ష్యం

### కాంట్రాక్టు సంస్థ తొలగింపు

### రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం



**మార్చి 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాయలసీమ జీవనాడి హంద్రీనీవా సుజల స్రవంతి(హెచ్ఎన్ఎ?సఎస్) ప్రాజెక్టు 7, 8 ప్యాకేజీ పనులు సకాలంలో పూర్తిచేయని కాంట్రాక్టు సంస్థను తప్పించాలన్న జలవనరుల శాఖ నిర్ణయాన్ని క్యాబినెట్ ఆమోదించింది. ఈ రెండు ప్యాకేజీల ద్వారా సిమెంట్ లైనింగ్ వేసేందుకు కాంట్రాక్టు సంస్థకు గతంలో పనులు అప్పగించారు. హెచ్ఎన్ఎ?సఎస్ ప్రధాన కాలువ అభివృద్ధి పనులు రూ.606.03 కోట్లతో చేపట్టేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్యాకేజీ-36 పనులు చేపట్టిన కాంట్రాక్టరు సరిగా పనిచేయకపోవడంతో అతడిని తొలగించారు. ఈ ప్యాకేజీ పూర్తయితే మరో 55,608 ఎకరాలకు సాగునీరు అందుతుంది.

క్యాబినెట్ ఆమోదించిన మరికొన్ని నిర్ణయాలు

పోలవరం నిర్వాసితుల కోసం గంగవరం, అడ్డతీగల, రాజవొమ్మంగి మండలాల్లో సేకరించిన 4,520.62 ఎకరాలకు.. ఒక్కో ఎకరానికి రూ.12.50 లక్షలు చొప్పున చెల్లించడానికి క్యాబినెట్ ఆమోదించింది.

పుంగనూరు కెనాల్ వద్ద అంచనాకు మించి గట్టి రాయి రావడంతో గట్టును పటిష్ఠపరిచేందుకు 51శాతం అదనంగా ఖర్చు చేయాల్సి వస్తుందని ఇంజనీరింగ్ అధికారులు ప్రతిపాదించారు. గతంలో రూ.112.45 కోట్ల మేర ఖర్చవుతుందన్న అంచనాలను తాజాగా రూ.169.90 కోట్లకు పెంచడానికి అంగీకారం తెలిపింది.

పుంగనూరు బ్రాంచి కెనాల్ 74 కి.మీ. నుంచి 165.80 కి.మీ. వరకూ గత ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులకు గాను రూ.27.44 లక్షలు చెల్లించేందుకు సమ్మతి.

కర్నూలు జిల్లాలో గురు రాఘవేంద్ర ప్రాజెక్టు పరిధిలో ఏడు ఎత్తిపోతల పథకాలకు ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ (ఓ అండ్ ఎం) పనులు చేపట్టేందుకు రూ.4.41 కోట్లు మంజూరు చేసేందుకు ఆమోదం.

చర్లోపల్లి రిజర్వాయరు నుంచి కృష్ణా జలాలను తరలించే సమయంలో కాలువ వద్ద గస్తీ కాసేందుకు లస్కర్లను నియమించేందుకు ఆమోదం తెలిపింది.

జల వనరుల అభివృద్ధి సంస్థ ద్వారా కొప్పోలు పంప్డ్ హైడ్రో పవర్ స్టోరేజీ ప్రాజెక్టుకు గండికోట రిజర్వాయరు నుంచి నీటిని కేటాయించేందుకు ఆమోదం.

క్రైమ్ కౌంటర్
విజయవాడ

# రాజ్ కసిరెడ్డి ఆస్తుల జప్తునకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్



**మార్చి 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మద్యం కుంభకోణం వ్యవహారంలో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డికి చెందిన మరికొన్ని ఆస్తులను జప్తు చేసేందుకు ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్) చర్యలు చేపట్టింది. వీటిని జప్తు చేయటానికి విజయవాడలోని ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతిని సిట్ కోరింది. అందుకు అనుమతి ఇస్తూ హోం శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో రాజ్ కసిరెడ్డికి చెందిన మరిన్ని ఆస్తులను ప్రభుత్వం జప్తు చేసేందుకు మార్గం సుగమం అయినట్లు అయింది. మద్యం కుంభకోణంలో రాజ్ కసిరెడ్డి ప్రధాన పాత్ర పోషించినట్లు సిట్ గుర్తించింది. హైదరాబాద్‌లో అతడు భారీగా ఆస్తులు కూడబెట్టినట్లు సిట్ కనుగొంది. వాటిలో కొన్నింటిని సిట్, ఈడీ జప్తు చేసిన సంగతి తెలిసిందే. ఇక ముడుపుల సొత్తుతో తన తల్లిదండ్రుల పేరు మీద రాజ్ కసిరెడ్డి భారీగా ఆస్తులు కూడబెట్టినట్లు సిట్ తన దర్యాప్తులో సైతం గుర్తించింది. తెలంగాణలోని జనగామతో పాటు షాబాద్ ప్రాంతాల్లో దాదాపు రూ.70.36 కోట్ల విలువైన ఆస్తులను గుర్తించింది.

2024, మే 10వ తేదీన రాజ్ కసిరెడ్డి తన తల్లి కసిరెడ్డి సుభాషిణి పేరిట షాబాద్‌లో రూ.17.60 ఎకరాల భూమి కొనుగోలు చేశారు. దీని మార్కెట్ విలువ రూ.70 కోట్లు కాగా.. రిజిస్ట్రేషన్ విలువ రూ.2.69 కోట్లుగా చూపించారు. ఇక 2022, జూన్ 13వ తేదీన తండ్రి కసిరెడ్డి ఉపేంద్ర రెడ్డి పేరిట జనగామలో 265 చద రపు గజాల స్థలం.. అలాగే జూన్ 27న 764.64 చదరపు గజాల విస్తీర్ణంలోని మూడు ప్లాట్లు రాజ్ కసిరెడ్డి కొనుగోలు చేసినట్లు సిట్ గుర్తించింది.

వీటి వాస్తవ విలువ రూ.36.03 లక్షలు కాగా.. రిజిస్ట్రేషన్ విలువ రూ.15.45 లక్షలుగా కసిరెడ్డి చూపినట్లు సిట్ తన దర్యాప్తులో గమనించింది. వీటన్నింటినీ జప్తు చేయటం కోసం విజయవాడలోని ఏసీబీ కోర్టులో పిటిషన్ వేయాలని సిట్ నిర్ణయించింది. అందుకోసం ప్రభుత్వ అనుమతి కోరగా.. అందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో ఏసీబీ కోర్టులో సిట్ పిటిషన్ దాఖలు చేయనుంది. రాజ్ కెసిరెడ్డి, ఆయన కుటుంబీకులకు సంబంధించిన రూ. వందల కోట్ల విలువైన ఆస్తులను ఇప్పటికే సిట్, ఈడీ జప్తు చేసిన సంగతి తెలిసిందే.

# స్లీపర్ బస్సుల్లో ప్రయాణం.. గమ్యం చేరే దాకా అనుమానం..

## రాష్ట్రంలో వరుస ఘోర ప్రమాదాలు
## అగ్నికి ఆహుతి అవుతున్న ప్రాణాలు
## ప్రమాద సమయంలోనే హడావుడి..
## ఆపై పట్టించుకోని ప్రభుత్వాలు..




మార్కాపురం జిల్లాలో గురువారం ఉదయం జరిగిన బస్సు ప్రమాదం తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర విషాదం నింపింది. ఈ పమాదంతో స్లీపర్ బస్సుల్లో భద్రతపై మరోసారి చర్చ మొదలైంది. ఇలాంటి ప్రమాదాల్లో మృతుల సంఖ్య పెరగడానికి స్లీపర్ బస్సు డిజైన్‌లో లోపాలే ముఖ్య కారణమని రవాణా రంగ నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా స్లీపర్ బస్సుల్లో 36 వరకూ బెర్తులుంటే మల్టీ యాక్సిల్ బస్సుల్లో 40వరకూ ఉంటాయి. ఇవి డ్రైవర్ వెనక నుంచి రెండు బెర్తులు అనుసంధానించి బస్సు చివరి వరకూ ఆరు వరుసలు పైనా, కిందా ఉ ంటాయి. బస్సుకు ఎడమ వైపు సింగిల్ బెర్తులు కింద ఒకటి, పైన మరొకటి ఉ ంటాయి. వాటి మధ్యలో ఇరుకుగా ఉండే చిన్న దారిలో నడవాలంటే ప్రయాణీకులకు ఇబ్బంది. దీనివల్ల కూడా ప్రమాద సమయంలో త్వరగా బస్సు దిగి తప్పించుకోలేన పరిస్థితి. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు వెంటనే కిందికి దిగాలంటే డబుల్ బెర్తుల్లో కిటికీ వైపు ఉండే ప్రయాణీకులకు ఇటు వైపు వాళ్ళు దారిస్తే కానీ సాధ్యం కాదు. అలా కాకుండా గతంలో ఉన్న డిజైన్ల (అడ్డంగా)లో బెర్తులు రూపొందిస్తే అన్నీ సింగిల్ ఉంటాయి కాబట్టి దిగేందుకు సులభంగా ఉ ంటుంది. ఈ డిజైన్ వల్ల బెర్తుల సంఖ్య తగ్గిపోతుందని ట్రావెల్ ఆపరేటర్లు అభ్యంతరాలు చెప్పడంతో వాహన తయారీ కంపెనీలు డిజైన్ మార్చేశాయి. దీనిపై పునఃసమీక్షించి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ఆపరేటర్ల కక్కుర్తి.. ప్రభుత్వాల నిర్లక్ష్యం

దేశంలోని పలు రాష్ట్రాల మధ్య తిరిగే వాహనాలకు సరిహద్దు చెక్‌పోస్టుల్లో అడ్డంకులు, పొరుగు రాష్ట్రాల్లోకి ప్రవేశించేందుకు అనుమతులు సరళతరం చేసేందుకు కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన ఆలిండియా పర్మిట్ విధానాలు కూడా పలు ప్రశ్నలు లేవనెత్తేలా చేస్తున్నాయి. దక్షిణాది రాష్ట్రాల్లో ప్రభుత్వాలకు రవాణా ఆదాయం కోట్లలో ఉంటుంది. ఉత్తరాదిలో తక్కువ ఉండగా.. ఈశాన్య రాష్ట్రాల్లో మరీ తక్కువగా ఉంటుంది. ఏపీలో ఒక బస్సును ఏడాది పాటు రోడ్లపై తిప్పాలంటే త్రైమాసికానికి 90వేల చొప్పున ఏటా రూ.3.60లక్షలు రవాణా శాఖకు ఆపరేటర్ చెల్లించాలి. అదే ఈశాన్య రాష్ట్రాలైతే ఏడాదికి ఒకసారి రూ.50 వేలు చెల్లిస్తే సరిపోతుంది. అక్కడ రిజిస్టరైన బస్సును ఇక్కడ తిప్పడానికి ఆలిండియా పర్మిట్‌ను కేంద్రం జారీ చేస్తుంది. ఇదే అవకాశాన్ని అనుకూలంగా మలచుకున్న నెల్లూరు జిల్లా వింజమూరుకు చెందిన ట్రావెల్ ఆపరేటర్ హర్షవర్ధన్ రెడ్డి లక్ష్యద?్వపలో బస్సు కొనుగోలు చేసి దాన్ని అరుణాచల్ ప్రదేశ్‌లో రిజిస్ట్రేషన్ చేయించారు. అక్కడే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తీసుకుని ఏపీ-తెలంగాణ మధ్య తిప్పుతున్నారు. హర్షవర్ధన్ రెడ్డి ఒక్కరే కాదు.. ఆంధ్రప్రదేశ్‌లో అధిక శాతం ప్రైవేటు బస్సు ఆపరేటర్లు ఈశాన ?య రాష్ట్రాల్లోనే తమ బస్సులకు రిజిస్ట్రేషన్లు చేయిస్తున్నారు. అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్ వంటి రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్లు చేయించుకుని ఆలిండియా పర్మిట్లు తీసుకుంటున్నారు. రిజిస్ట్రేషన్ ఎక్కడ చేయించినా ఆలిండియా పర్మిట్ తీసుకుంటే దేశంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రైవేటు బస్సులు నడుపుకునే అవకాశం ఉంటుంది. ఏపీలో దాదాపు ప్రైవేటు వాహనాలన్నీ కూడా నాగాలాండ్, అరుణాచల్ ప్రదేశ్‌లోనే ఎక్కువుగా రిజిస్ట్రేషన్ చేయిస్తున్నారు. అక్కడైతే ఆలిండియా పర్మిట్ ఏడాదికి కాకుండా ఐదేళ్లకు కూడా ఇస్తున్నారు. ఈశాన్య రాష్ట్రాలలో రిజిస్ట్రేషన్లు చేయించుకోవటం కూడా చాలా సులభం. వాహనం లేకపోయినా వాట్స?స్పలో కాగితాలు పంపిస్తే గంటల్లోనే రిజిస్ట్రేషన్ అయిపోతుంది. మన రాష్ట్రంలో నిబంధనలు కఠినంగా ఉంటాయి. మరో వైపు రవాణా శాఖ అధికారులకు లంచాలూ ఎక్కువే..! ఫలితంగా రాష్ట్రానికి వచ్చే ఆదాయం కోల్పోవడమే గాక ఆ బస్సుపై అధికారం మన రవాణా శాఖకు పూర్తి స్థాయిలో ఉండదు. ఈ క్రమంలో ప్రమాణాలు సరిగా పాటించని పొరుగు రాష్ట్రాల రిజిస్ట్రేషన్ బస్సులు మన ప్రాంత ప్రజల ప్రాణాలు తీస్తున్నాయి. ఇలాంటి పెద్ద ప్రమాదాలు జరిగినపుడే వ్యవస్థలోని లోపాలపై చర్చలు జరుగుతుంటాయి. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలనే డిమాండ్లు వినిపిస్తుంటాయి. ఆ తర్వాత అంతా మామూలే.. అనేలా పరిస్థితి ఉంది.

గమ్యం దూరం.. రాత్రి ప్రయాణం..

ప్రయాణికులు గమ్యం 300 కి.మీ. పైగా ఉంటే స్లీపర్ బస్సుల్లో ప్రయాణించేందుకు మొగ్గు చూపుతారు. రాత్రి పడుకుని ఉదయం లేచే సమయానికి గమ్యం చేరితే ఆ రోజు ఇతర పనులు చూసుకోవడానికి అలసట లేకుండా ఉంటుందనేది వారి ఆలోచన. అయితే రాత్రంతా నిద్ర పోకుండా మేల్కొని ఉండే డ్రైవర్‌కు ఏదో ఒక రోజైనా అలసటతో నిద్ర వచ్చే అవకాశం ప్రతి వంద మందిలో 25మందికి ఉంటుందని సర్వేలు చెబుతున్నాయి. దీంతో ఇద్దరు డ్రైవర్లను ఆపరేటర్లు నియమిస్తున్నారు. అయినా.. అర్ధరాత్రి వరకూ బస్సు నడిపే డ్రైవర్ మేల్కొని ఉన్నా.. ఆ తర్వాత నడిపే డ్రైవర్ వేకువజామున నిద్రకు ఆగలేకపోతుంటారు. ఫలితంగా ప్రమాదాలు ఎక్కువగా తెల్లవారుజామునే జరుగుతుంటాయి. కర్నూలు వద్ద స్లీపర్ బస్సు ప్రమాదంలోనూ బస్సు ఢీ కొట్టడంతోనే బైకు పెట్రోల్ ట్యాంక్ లీకై ఘోరం జరిగినట్లు అధికారులు నిర్ధారించారు. తాజాగా మార్కాపురంలో అతివేగంతో దూసుకొచ్చిన బస్సు టిప్పర్‌ను ఢీ కొట్టింది. దీంతో ముందు నుంచి ప్రయాణికులు కిందికి దిగలేని విధంగా డోర్ మూసుకు పోయింది. టిప్పర్ ట్యాంకు నుంచి లీకైన డీజీల్ వల్ల బస్సుకు మంటలు అలుముకున్నాయి. దీంతో 14 మంది సజీవ దహనమయ్యారు. స్లీపర్ బస్సులో పరుపులు, తెరలు సులభంగా అగ్నిని ఆకర్షిస్తాయి కాబట్టి మంటలు త్వరగా బస్సంతా వ్యాపిస్తాయి. తప్పించుకునే చాన్స్ తక్కువగా ఉండడంతో ప్రాణ నష్టం ఎక్కువగా ఉంటుంది.

ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు: ఎస్పీ

మార్కాపురం వద్ద జరిగిన బస్సు ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపడతామని జిల్లా ఇన్‌చార్జి ఎస్పీ హర్షవర్ధన్‌రాజు పేర్కొన్నారు. ఘటన స్థలంలో సహాయక చర్యలు పరిశీలించారు. ఘటన జరిగిన సమయంలో బస్సు రాంగ్‌రూట్‌లో ఉన్నట్లు జతెలుస్తోందని, అలాగే టిప్పర్ కూడా రాంగ్‌రూట్‌లో ఉందని చెప్పారు. టిప్పర్ ఆయిల్ ట్యాంకర్‌ను బస్సు ఢీకొట్టడం వల్ల ప్రమాదం జరిగిందని తెలిపారు. స్టీరింగ్ స్టక్ అయిందని డ్రైవర్ చెప్పారని, సమగ్ర దర్యాప్తుతో వివరాల సేకరణ వేగవంతం చేసి బాధ్యులపై కఠినచర్యలు తీసుకుంటామని ఎస్పీ పేర్కొన్నారు.

మృతుల వివరాల్లో గందరగోళం

మృతిచెందిన వారంతా పూర్తిగా కాలిపోవటంతో వారిని గుర్తించేందుకు అధికారులు ఇబ్బందులు పడ్డారు. ప్రయాణికుల జాబితా, గాయాలతో బయటపడిన వారి సమాచారంతో మృతుల వివరాలు వెల్లడించారు. కానీ... జాబితాను పలుమార్లు మార్చారు. దీంతో గందరగోళం ఏర్పడింది. రెవెన్యూ అధికారులు ఇచ్చిన జాబితాకు, పోలీసుల జాబితాకు పొంతన లేకుండాపోయింది.

ఘటన స్థలం పరిధిపై వాదులాట

మార్కాపురం నుంచి ఒంగోలు వెళ్లే దారిలో రాయవరం దాటిన తర్వాత బస్సు ప్రమాదం జరిగింది. ఈ స్థలం మార్కాపురం మండల పరిధిలోకి వస్తుందా.. తర్లుపాడు పరిధిలోకి వస్తుందా? అంటూ రెవెన్యూ అధికారులు ఉదయాన్నే కొద్దిసేపు వాదులాడుకున్నారు. ఘటన స్థలంలో జియోట్యాగ్ పెట్టుకుని మరీ హద్దులు చూసుకుంటూ "ఇది నా పరిధి కాదు.. నీదే"నంటూ వాదనలకు దిగారు. ఇది గమనించిన ఉన్నతాధికారులు మందలించడంతో మౌనంగా ఉ న్నారు. తర్వాత ఆ స్థలం మార్కాపురం రూరల్ పరిధిలోకి వచ్చినట్టు నిర్ధారించారు.

బస్సు ప్రమాదంపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

బస్సు ప్రమాద దుర్ఘటనపై రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ విషాద సమయంలో తన ఆలోచనలు, ప్రార్థనలు ఆత్మీయులను కోల్పోయినవారితోనే ఉంటాయని, గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానని రాష్ట్రపతి ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఆత్మీయులను కోల్పోయిన వారికి ఎక్స్ వేదికగా సంతాపం తెలిపిన ప్రధాని.. మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి(పీఎమ్ఎన్ఆర్ఎఫ్) నుంచి రూ.2 లక్షల చొప్పున, గాయపడ్డ వారికి రూ.50 వేల చొప్పున పరిహారం అందజేస్తామని తెలిపారు.

# కిలాడీ దంపతులు.. వివాహిత నుంచి రూ. 55 లక్షలు దోచేశారు.



**మార్చి 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** అన్నమయ్య జిల్లా, కిలాడీ దంపతుల మాయ మాటలు నమ్మి ఓ వివాహిత తీవ్రంగా నష్టపోయింది. ఆ దంపతులు సీబీఐలో ఉద్యోగం ఇప్పిస్తామంటూ వివాహితనుంచి ఏకంగా 55 లక్షల రూపాయలు దోచేశారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుతో వారి మోసం బయటపడింది. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. అన్నమయ్య జిల్లా, పుంగనూరు మండలం వనమలదిన్నెకు చెందిన లావణ్య అనే విహితకు కొన్ని నెలల క్రితం పుంగనూరు ప్రభుత్వ ఆస్పత్రిలో హేమప్రద అనే మహిళతో పరిచయం అయింది. కొద్దిరోజుల తర్వాత హేమప్రద తన భర్త అశోక్‌ను సీబీఐ అధికారి అంటూ లావణ్యకు పరిచయం చేసింది. ఈ నేపథ్యంలో అశోక్, హేమప్రదలు సీబీఐలో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేశారు. లావణ్య వద్దనుంచి 10 లక్షల రూపాయల నగదు, 42 లక్షల రూపాయల చెక్కులు తీసుకున్నారు. నెలలు గడుస్తున్నా ఉద్యోగం రాకపోవటంతో తాను మోసపోయానని లావణ్య గుర్తించింది. భార్యాభర్తలపై పుంగనూరు పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుల కోసం గాలిస్తున్నారు.

# త్రిపురాంతకంలో దారుణం




**మార్చి 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మార్కాపురం,, ఈ మధ్య కాలంలో వివాహేతర సంబంధాల వల్ల విచక్షణ కోల్పోయి, కన్నబిడ్డలను సైతం అత్యంత దారుణంగా హతమారుస్తున్న ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. మార్కాపురం జిల్లా త్రిపురాంతకంలో అత్యంత పాశవిక ఘటన వెలుగుచూసింది. తన వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉందన్న నెపంతో తొమ్మిదేళ్ల చిన్నారిని ప్రియురాలితో కలిసి అత్యంత క్రూరంగా హత్య చేశాడు తండ్రి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. త్రిపురాంతకం మండల కేంద్రానికి చెందిన శివారెడ్డి, భార్య ఈశ్వరమ్మకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కూతురు 4వ తరగతి చదువుతోంది. గత కొంత కాలంగా శివారెడ్డి బాజీబీ అనే మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు. వీరిద్దరి వ్యవహారం పెద్ద కూతురుకి తెలిసింది. దాంతో పాప అడ్డు తొలగించాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలోనే గురువారం రాత్రి ప్రియురాలితో కలిసి శివారెడ్డి తన కూతురుపై దాడి చేశాడు. జాలి, దయ లేకుండా ఇనుప తీగతో గొంతు బిగించి ప్రాణాలు తీశాడు. చిన్నారి మరణవార్త తెలుసుకున్న బంధువులు, స్థానికులు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి లోనయ్యారు. తండ్రే ఈ ఘాతుకానికి పాల్పడ్డాడని తెలియడంతో ఆగ్రహించిన బంధువుల శివారెడ్డిని పట్టుకొని చితకబాదారు. దీంతో గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. నిందితుడు శివారెడ్డితో పాటు అతనికి సహకరించిన ప్రియురాలు బాజీబిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం ఆసుపత్రికి తరలించారు.

# గ్యాస్ కంపెనీ వద్ద వినియోగదారుల క్యూ

**మార్చి 27 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** చందర్లపాడులోని స్థానిక గ్యాస్ కంపెనీ వద్ద ప్రజలు గ్యాస్ సిలిండర్ల కోసం బారులు తీరారు. ఈ విషయం తెలుసుకున్న చందర్లపాడు సబ్ ఇన్స్పెక్టర్ ధర్మరాజు గ్యాస్ కంపెనీ వద్దకు చేరుకున్నారు. వినియోగదారులకు బుకింగ్ ప్రకారం అందరికీ గ్యాస్ అందేలా చర్యలు తీసుకోవాలని, సిలిండర్లను సకాలంలో డెలివరీ చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సరఫరా చేయాలని ఏజెన్సీని కోరారు.




క్రై కౌంటర్
సినిమా

శనివారం 28 మార్చి 2026



## ఒక్క మాట అడగ్గానే రామ్ చరణ్ రూ.40 లక్షలు ఇచ్చారు..

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు నేడు (మార్చి 27). ఈ సందర్భంగా సినీ ప్రముఖులు, దర్శకనిర్మాతలు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా విషెస్ తెలుపుతున్నారు. మరోవైపు చరణ్ బర్త్ డే కానుకగా పెద్ది చిత్రం నుంచి స్పెషల్ వీడియో రిలీజ్ చేశారు మేకర్స్. అందులో చరణ్ లుక్స్, విజువల్స్ సినిమాపై మరింత అంచనాలు పెంచేశాయి. అలాగే నెట్టింట చరణ్ కు సంబంధించిన ఫోటోస్, వీడియోస్ పంచుకుంటూ తమ అభిమానాన్ని తెలియజేస్తున్నారు ఫ్యాన్స్. అలాగే బర్త్ డే సెలబ్రేషన్స్ లో భాగంగా నిర్వహించిన ఓ వేడుకలో కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ చరణ్ గొప్ప మనసును కొనియాడాడు. డ్యాన్సర్స్ సంక్షేమం కోసం చరణ్ ఎంతో సాయం చేశారని.. అలాంటి వ్యక్తి ఇండస్ట్రీకి దొరకడం అదృష్టమని అన్నారు. డ్యాన్సర్స్ హెల్త్ ఇన్సురెన్స్ కోసం రూ.40 లక్షలు ఆర్థిక సాయం చేశారనే విషయాన్ని జానీ మాస్టర్ వెల్లడించారు."చరణ్ అన్న మన తెలుగు ఇండస్ట్రీకి దొరకడం అదృష్టం. ఆయనను నమ్ముకున్న ప్రతి ఒక్కరికి ఆయన దొరకడం అదృష్టం. లాస్ట్ టైం ఇదే స్టేజ్ పై మన డ్యాన్సర్ కు చరణ్ సార్ హెల్త్ ఇన్సూరెన్స్ చేపిస్తానని చెప్పారని చెప్పాను. డ్యాన్సర్స్ ఎంత కష్టపడుతున్నారో అన్నకు తెలుసు. అందుకే వాళ్లకు హెల్త్ ఇన్సూరెన్స్ చేయిస్తానని మాటిచ్చారు. అందుకోసం మా డ్యాన్సర్స్ యూనియన్ కు రూ.40 లక్షలు పంపించారు. ఇది నలభై లక్షల డబ్బు మాత్రమే కాదు.. ఐదారు వందల కుటుంబాల ఆరోగ్యం. జస్ట్ ఒక్క మాట అడగ్గానే అంతమందికి హెల్త్ ఇన్సూరెన్స్ చేయించారు" అంటూ చెప్పుకొచ్చారు."అడగ్గానే రూ.40 లక్షలు ఇచ్చారు. ఇంకా తక్కువ పడితే చెప్పండి ఇస్తా అన్నారు. డ్యాన్సర్లకు ఎప్పటికీ తోడు ఉంటానని మాటిచ్చారు. నా వెనక వాళ్లు చాలా కష్టపడతారు. నేను ఒక్కసారి డ్యాన్స్ చేస్తే.. వాళ్లు 100 సార్లు డ్యాన్స్ చేసి నన్ను ఎంకరేజ్ చేస్తారు. ప్రతి ఒక్క హీరోకు వారంతా ఎంతో మద్దతుగా ఉంటారు అని చరణ్ అన్న అన్నారు. చరణ్ అన్నకు ఎప్పటికీ రుణపడి ఉంటాము. త్వరలోనే ఆయన చేతుల మీదుగా హెల్త్ కార్డ్స్ తీసుకోవడానికి డ్యాన్సర్స్ వెయిట్ చేస్తున్నారు" అంటూ చెప్పుకొచ్చారు. రామ్ చరణ్ మంచి మనసు గురించి తెలిసి మరోసారి సంతోషం వ్యక్తం చేస్తున్నారు మెగా అభిమానులు.



## ఉదయాన్నే ఖాళా కడుపుతో గ్లాసుడు ఈ జ్యూస్ తాగారంటే.

ఉదయాన్నే ఖాళా కడుపుతో గ్లాసుడు ఈ జ్యూస్ తాగారంటే.

శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో కాలేయం కీలక పాత్ర పోషిస్తుంది. ఇది శరీరంలో 50కి పైగా విధులను నిర్వర్తించే ఒక ముఖ్యమైన అవయవం. హార్మోన్ల ఉత్పత్తి, ప్రోటీన్ల సంశ్లేషణ వంటి కీలక విధులు కాలేయం లేకుండా శరీరం నిర్వర్తించలేదు. అయితే నేటి తప్పుడు జీవనశైలి కారణంగా కాలేయంపై అధిక భారం పడుతుంది. మద్యం, అధిక ప్రోటీన్ తీసుకునే వారు కాలేయంపై భారాన్ని పెంచి దాని పనితీరును ప్రభావితం చేస్తున్నారు. కానీ కాలేయం పనితీరును మెరుగుపరచడానికి ఆయుర్వేదం అనేక మార్గాలు ఉన్నాయి. ముఖ్యంగా నేటి కాలంలో ఫ్యాటీ లివర్ ఒక సాధారణ సమస్యగా మారింది. ప్రతి ఒక్కరూ తమ ఆహారపు అలవాట్ల కారణంగా ఫ్యాటీ లివర్ సమస్యను ఎదుర్కొంటున్నారు. కానీ కాలేయాన్ని నిర్విషీకరణ చేసి, ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడే కొన్ని ఆయుర్వేధ చిట్కాలు ఉన్నాయి.క్యారెట్ జ్యూస్

క్యారెట్లు, ఆపిల్ పండ్లు, ద్రాక్ష పండ్లు, పుదీనాను కలిపి జ్యూస్ తయారు చేసుకోవాలి. అయితే ఈ జ్యూస్ తయారుచేసేటప్పుడు అందులో చక్కెర లేదా ఉప్పు కలపకూడదు. ఈ జ్యూస్‌ను ఉదయాన్నే ఖాళీ కడుపుతో తాగండి. ఈ జ్యూస్ ఫ్యాటీ లివర్‌కు మాత్రమే కాకుండా కామెర్లకు కూడా మేలు చేస్తుంది. ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో దీనిని తాగడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయి.

క్యారెట్

క్యారెట్లు కాలేయ కణాలను బలపరిచి, వాటిని నష్టం నుంచి కాపాడతాయి. క్యారెట్లలోని పదార్థాలు కాలేయంపై ఉండే అధిక ఒత్తిడిని కూడా తగ్గిస్తాయియాపిల్

ఆపిల్స్‌లోని గుణాలు కాలేయ వాపును తగ్గించడంలో, కణాల పునరుత్పత్తిలో సహాయపడతాయి.

ద్రాక్ష

ద్రాక్ష పండ్లు కాలేయంలో ఎంజైమ్‌లను పెంచుతాయి. ఇవి ప్రోటీన్ల జీర్ణక్రియ,




సంశ్లేషణకు సహాయపడతాయి.

పుదీనా

పుదీనా ఈ జ్యూస్ రుచిని పెంచడమే కాకుండా, కాలేయంలో తలెత్తే సమస్యలను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. మొత్తంగా ఈ జ్యూస్ కాలేయాన్ని ఉత్తేజపరిచి, అది పనిచేయడానికి అవసరమైన శక్తిని అందిస్తుంది.

కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవాలంటే ఏమి తినాలి?

కాలేయ ఆరోగ్యం బాగుండాలంటే మీ ఆహారంలో ఆకుపచ్చ కూరగాయలను చేర్చుకోవాలి. ఆకుపచ్చ కూరగాయలలో యాంటీఆక్సిడెంట్లు, క్లోరోఫిల్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి కాలేయాన్ని నిర్విషీకరణ చేయడానికి సహాయపడతాయి. అలాగే, సూర్యాస్తమయం తర్వాత తినడం మానుకోవాలి. మీకు ఆకలిగా అనిపిస్తే కిచిడీ లేదా సూప్ వంటి తేలికపాటి భోజనం చేయాలి.

## ఉల్లిపాయలు తినే ప్రతీ ఒక్కరు ఇదీ తెలుసుకోవాలి..



వంటింట్లో ఉల్లిపాయ లేనిదే ఏ వంటా పూర్తి కాదు. అయితే ఇటీవల మార్కెట్లో దొరికే ఉల్లిపాయలపై నల్లటి మచ్చలు లేదా నల్లటి పొడి వంటి పదార్థం కనిపిస్తోంది. చాలామంది దీనిని మామూలు ధూళి అని భావించి కడిగేసి వాడుతుంటారు. కానీ ఆ నల్లటి మచ్చల వెనుక ఉన్న అసలు నిజం తెలిస్తే మీరు షాక్ అవుతారు. ఆ మచ్చలు కేవలం మురికి కాదని, అవి ఒక రకమైన ప్రమాదకరమైన ఫంగస్ అని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఉల్లిపాయలపై కనిపించే ఈ నల్లటి పొడిని శాస్త్రీయంగా ఆస్పెర్‌గిల్లస్ నిగ్రి అని పిలుస్తారు. సాధారణ భాషలో దీనిని నల్ల బూజు అంటారు. ఉల్లిపాయలు పండించేటప్పుడు లేదా నిల్వ చేసేటప్పుడు తేమ శాతం పెరిగినా, గాలి వెలుతురు సరిగ్గా లేకపోయినా ఈ శిలీంధ్రం వేగంగా వ్యాపిస్తుంది. ఇది చూడటానికి బొగ్గు పొడి చల్లినట్లుగా ఉల్లిపాయ పైపొరలపై పేరుకుపోతుంది.

ఆరోగ్యానికి ఎంత ప్రమాదం..?

ఈ నల్ల బూజు వల్ల కలిగే నష్టాలు సామాన్యమైనవి కావు.. ఈ శిలీంధ్రం ఓక్రాటాక్సిన్ ఏ అనే విష పదార్థాన్ని విడుదల చేస్తుంది. ఇది ఆహారం ద్వారా శరీరంలోకి వెళ్తే కాలేయం, మూత్రపిండాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. అలెర్జీలు లేదా ఆస్తమా ఉన్నవారు ఈ బూజు పట్టిన ఉల్లిపాయలను తాకినప్పుడు, ఆ బీజాంశాలు గాలిలోకి విడుదలయ్యి శ్వాసనాళాల్లోకి వెళ్లే ప్రమాదం ఉంది. రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారిలో ఇది ఇన్ఫెక్షన్లకు దారితీస్తుంది.

వాడాలా? పారేయాలా? ఎలా గుర్తించాలి?

నల్ల మచ్చలు ఉన్న ప్రతి ఉల్లిపాయను పారేయక్కర్లేదు. కానీ ఎలా వాడాలో తెలియాలి. నల్లటి పొడి కేవలం పైన కాగితం లాంటి పొరలకే ఉండి, లోపల ఉల్లిపాయ గట్టిగా ఉంటే.. ఆ పొరలను తీసేసి, ఉల్లిపాయను బాగా కడిగి వాడుకోవచ్చు. ఒకవేళ ఆ నల్లటి మచ్చలు లోపలి పొరల్లోకి వెళ్లినా, ఉల్లిపాయ మెత్తబడి జిగురుగా అనిపించినా లేదా చెడు వాసన వస్తున్నా.. దానిని వెంటనే పారేయడం ఉత్తమం.

నిల్వ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:

ఉల్లిపాయలను ఎప్పుడూ చల్లని, పొడి ప్రదేశంలో ఉంచాలి.

ప్లాస్టిక్ కవర్లలో కాకుండా గాలి ఆడే జాలి సంచుల్లో లేదా బుట్టల్లో ఉంచాలి.

ముఖ్యంగా ఉల్లిపాయలను బంగాళాదుంపలతో కలిపి ఉంచకూడదు. ఎందుకంటే బంగాళాదుంపలు విడుదల చేసే తేమ వల్ల ఉల్లిపాయలకు త్వరగా బూజు పడుతుంది.

## బెంగళూరు వర్సెస్ హైదరాబాద్ మ్యాచ్ పూర్తి వివరాలివే

ఐపీఎల్ 2026 హంగామా మొదలైపోయింది. డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు , పవర్‌ఫుల్ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య రేపు (శనివారం, మార్చి 28) అంగరంగ వైభవంగా తొలి మ్యాచ్ జరగనుంది. బెంగళూరులోని ఎం.చిన్నస్వామి స్టేడియం ఈ హై వోల్టేజ్ పోరుకు వేదిక కానుంది. గత సీజన్‌లో తొలిసారి ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడి చరిత్ర సృష్టించిన ఆర్సీబీ, అదే జోష్‌ను ఈసారి కూడా కొనసాగించాలని పట్టుదలతో ఉంది. మరోవైపు, టీ20 వరల్డ్ కప్ హీరో ఇషాన్ కిషన్ సారథ్యంలో బరిలోకి దిగుతున్న హైదరాబాద్, తొలి మ్యాచ్‌లోనే బెంగళూరును ఢీకొట్టేందుకు సిద్ధమైంది.

రజత్ పాటిదార్ సారథ్యంలో సరికొత్త ఆర్సీబీ! గత సీజన్‌లో అద్భుత ప్రదర్శనతో మొదటి ఐపీఎల్ టైటిల్‌ను గెలుచుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఈసారి రజత్ పాటిదార్ నాయకత్వంలో బరిలోకి దిగుతోంది. గత ఏడాది అంతా తానై జట్టును నడిపించిన పాటిదార్, ఈసారి కూడా అదే ఊపును కొనసాగించాలని చూస్తున్నాడు. అయితే, ప్రధాన పేసర్ జోష్ హేజిల్‌వుడ్ గాయం కారణంగా తొలి మ్యాచ్‌కు దూరం కావడం జట్టుకు కొంచెం లోటే. అయినప్పటికీ హోమ్ గ్రౌండ్ చిన్నస్వామిలో ఆర్సీబీ రికార్డు చాలా బాగుంది. ఇక్కడ బ్యాటర్లకు పిచ్ సహకరిస్తుండటంతో విరాట్ కోహ్లీ బ్యాట్ నుంచి పరుగుల వరద పారడం ఖాయమని అభిమానులు ఆశిస్తున్నారు.

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈసారి మరింత పటిష్టంగా కనిపిస్తోంది. టీ20 వరల్డ్ కప్ గెలిచిన భారత జట్టులో కీలక పాత్ర పోషించిన ఇషాన్ కిషన్, ఇప్పుడు స్టాండ్-ఇన్ కెప్టెన్‌గా హైదరాబాద్‌ను నడిపిస్తున్నాడు. ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ వంటి విధ్వంసకర ఓపెనర్లు ఫామ్‌లో ఉండటం ఆ జట్టుకు అతిపెద్ద బలం. గత సీజన్‌లో ప్లేఆఫ్స్ చేరలేకపోయిన బాధను ఈసారి విజయంతో తుడిచిపెట్టాలని ఆరెంజ్ ఆర్మీ పట్టుదలతో ఉంది. ముఖ్యంగా గత ఏడాది ఆర్సీబీపై ఇషాన్ కిషన్ చేసిన 94 పరుగుల వీరబాదుడు అభిమానులకు ఇంకా గుర్తే ఉంది.

లైవ్ స్ట్రీమింగ్, మ్యాచ్ సమయం

ఐపీఎల్ 2026 ప్రారంభ మ్యాచ్ మార్చి 28 (శనివారం) రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతుంది. అంతకుముందు 7:00 గంటలకు టాస్ వేస్తారు. ఈసారి ఐపీఎల్ ప్రసార హక్కుల్లో మార్పులు వచ్చాయి. అభిమానులు ఈ మ్యాచ్‌ను టీవీలో స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ద్వారా చూడవచ్చు. మొబైల్ లేదా వెబ్‌సైట్‌లో చూడాలనుకునే వారు జియో హాట్‌స్టార్ (జీఱశీనశీర్ఝుతీ) యాప్ ద్వారా లైవ్ స్ట్రీమింగ్‌ను వీక్షించవచ్చు. ఇది గతంలో కంటే మెరుగైన యూజర్ ఎక్స్‌పీరియన్స్‌ను అందిస్తుందని టెక్ వర్గాలు చెబుతున్నాయి.

హెడ్-టు-హెడ్, పిచ్ రిపోర్ట్

గణాంకాల పరంగా చూస్తే ఈ రెండు జట్ల మధ్య పోరు ఎప్పుడూ రసవత్తరంగానే ఉంటుంది. ఇప్పటివరకు జరిగిన 25 మ్యాచ్‌లలో హైదరాబాద్ 13 సార్లు విజయం



సాధించగా, బెంగళూరు 11 సార్లు గెలిచింది. ఒక మ్యాచ్ ఫలితం తేలలేదు. ఇక చిన్నస్వామి పిచ్ విషయానికి వస్తే, ఇది బ్యాటర్లకు స్వర్గధామం. బౌండరీలు చిన్నవి కావడంతో భారీ స్కోర్లు నమోదయ్యే అవకాశం ఉంది. ఫాస్ట్ బౌలర్లకు ప్రారంభంలో కొంచెం స్వింగ్ లభించినా, మ్యాచ్ సాగుతున్న కొద్దీ బ్యాటర్లు ఆధిపత్యం చలాయిస్తారు.

వాతావరణ పరిస్థితి

బెంగళూరు వాతావరణం రేపు క్రికెట్ మ్యాచ్‌కు అనుకూలంగా ఉంది. పగటిపూట ఉష్ణోగ్రత 32 డిగ్రీల సెల్సియస్ వరకు ఉన్నా, మ్యాచ్ సమయానికి (రాత్రి) 24 నుంచి 26 డిగ్రీలకు పడిపోయి చల్లగా మారుతుంది. అక్యూవెదర్ రిపోర్ట్ ప్రకారం మ్యాచ్ జరిగే సమయంలో వర్షం పడే అవకాశాలు అస్సలు లేవు. కాబట్టి ఎటువంటి ఆటంకం లేకుండా 40 ఓవర్ల పూర్తి ఆటను మనం ఎంజాయ్ చేయవచ్చు.

Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No's: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 .
email:kvp6858@gmail.com, website :www.crimecounter.In